Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 137 విశాఖపట్నం, 08 మార్చి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## చంద్రబాబుపై విరుచుకు పడ్డ సిఎం జగన్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు పేరు చెబితే దగా వంచన గుర్తుకొస్తాయని దత్త పుత్రుడు పేరు చెబితే వివాహ వ్యవస్థకే మాయని మచ్చగా గుర్తుకొస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ లపై విమర్శలు గుర్తించారు. గురువారం అనకాపల్లి మండలంలోని పిసికాడ వద్ద జరిగిన చేయూత నాలుగవ విడత నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. 2014లో చంద్రబాబు పవన్ మహిళలకు మహాలక్ష్మి కుటీర లక్ష్మి పథకాలు ద్వారా లబ్ధి చేకూరుస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. మళ్ళీ చంద్రబాబు పవన్ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మహాశక్తి పథకం అమలు చేస్తామని మరోసారి మీ ముందుకు ఎన్నికలవేళ వస్తారనీ వారిని నమ్మ వద్దని అన్నారు. ఈ సందర్భంగా చేయూత కార్య క్రమాన్ని బటన్ నొక్కి ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. ఈ పథకం ద్వారారాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు 5,060.49 కోట్ల రూపాయలు ఆర్థిక సాయాన్నినేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు.

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఒక తోడబుట్టిన అన్నలా, తమ్ముడిలా తోడుగా ఉంటూ, వారిని చేయి పట్టుకొని నడిపిస్తూ.. ఆదాయ మార్గాలను సైతం చూపిస్తూ "వైఎస్సార్ చేయూత" ద్వారా ఏటా.18,750 రూపాయల చొప్పున క్రమం తప్పకుండా సాయం చేస్తున్నామన్నారు.

వరుసగా నాలుగేళ్లలో అదే అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి మొత్తం రూ. 75,000 ఆర్థిక సాయం అందించడంతో పాటు వారికి జీవనోపాధి మార్గాల ను సైతం చూపిస్తూ అండగా నిలబడుతున్న ప్రభుత్వం వైసిపి మాత్రమే అన్నారు.రాష్ట్ర వ్యా ప్తంగా 26,98,931 మంది పేద అక్కచెల్లెమ్మలకు తద్వారా దాదాపు కోటి మంది జనాభాకు మేలు కలిగిస్తూ.. "వైఎస్సార్ చేయూత" క్రింద నేడు అందిస్తున్న రూ. 5,060.49 కోట్లతో కలిపి ఇప్పటి వరకు ప్రభుత్వం ఈ ఒక్క పథకం ద్వారానే అం దించిన మొత్తం సాయం 19,189.60 కోట్లు రూపా యలని వివరించారు. నేటి నుండి 14 రోజుల పాటు చేయూత నిధులు పంపిణీ పండగలా సాగుతుందన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం ముందు రోజు మహిళా సాధికారతకు ప్రాధాన్య తను ఇచ్చే ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. తమది మహిళా పక్షపాతి ప్రభుత్వం అని ఆయన అన్నారు 58 నెలల్లో అమ్మఒడి విద్యా దీవెన విద్యా వసతి కాపు నేస్తం వంటి అనేక పథకాలు అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం సెంటు భూమైన ఇవ్వలేదని తమ ప్రభుత్వం31 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడమే కాక 22 లక్షల ఇళ్లను పేదవారి కోసం నిర్మిస్తోందని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, మంత్రి అమర్నాథ్ తనకు సోదరులతో తో సమానం అని భరత్ కు వచ్చే ఎన్నికల్లో విజయం చేకూర్చాల న్నారు. మంత్రి అమర్నాథ్‌ను

(మిగతా 2లో)

## మీ హృదయాలను గెలిచేందుకు వచ్చాను : మోది




జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా కశ్మీర్‌లో పర్యటించారు ప్రధాని మోదీ. ఇక్కడ పలు అభివృద్ధి కార్య క్రమాలను ప్రారంభించారు.వికసిత్ భారత్-వికసిత్ జమ్మూ కశ్మీర్ కార్యక్రమం కింద రూ.64వేల కోట్లతో శ్రీనగర్‌లోని బక్షీ స్టేడియం వేదికగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఆయన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

ఎంతో ప్రేమానురాగాలు చూపించే శ్రీ నగర్ ప్రజల మధ్య తాను ఉండటం ఎంతో సంతోషంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రేమను గెలిచేం దుకు తాను వచ్చినట్లు చెప్పారు. ఏవైతే అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికామో వాటితో జమ్ము కశ్మీర్ రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు

(మిగతా 2లో)

## ఖచ్చితంగా రాజకీయం చేస్తాం



కాపు ఉద్యమ నేత ముద్రగడ వైసీపీలో చేరటం అధికారికమైంది. వైసీపీ ముఖ్య నేతలు కిర్లంపూడిలో ముద్రగడను కలిసారు. పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ముద్రగడ సమ్మతించారు. తన అనుచర వర్గంతో సమావేశమయ్యారు. గౌరవించే వారితోనే కలిసి పని చేద్దామని ప్రకటించారు. ఎన్నికల్లో ఖచ్చితంగా రాజకీయం చేస్తామని వెల్లడించారు. తూర్పు గోదావరిలో ఇప్పుడు ముద్రగడ వైసీపీలో చేరిక రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే చర్చ

(మిగతా 2లో)

## ఘనంగా 88వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నవనిర్మాణం చేసే శక్తి ఆధ్యాత్మికతకు మాత్రమే ఉందని, అటువంటి మంచి సమాజం కోసం పాటుపడుతున్న ప్రజాప్రతి బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం అభినందనీయమైన సంస్థ అని జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ యాదగిరి శ్రీనివాస్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. హెచ్.బి కాలనీ లో గల ప్రజాపిత బ్రహ్మకుమారి ఐశ్వర్య విశ్వవిద్యాలయం లో 88వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ జెడి శ్రీనివాస్, గంట్ల శ్రీనుబాబు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మకుమారి రమక్క చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఎంతో దోహదపడతాయన్నారు. జ్ఞానము, మానసిక సుఖశాంతలు లభించే ఆధ్యాత్మికత ఉపన్యాసాలు అందించే ఈశ్వరీయ విశ్వవిద్యాలయం 149 దేశాలకు పైగా విస్తరించి పూర్తిగా మహిళలచే నడపబడుతుందని వెల్లడించారు. విశాఖలో ముఖ్యంగా రమక్క నడిపిస్తున్న ఈ సంస్థ అనేక మందికి సన్మార్గంలో నడిపించే బోధనలు అందిస్తూ మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు.

## మహిళా విద్యకు ఏయూ అత్యంత ప్రాముఖ్యత ఇస్తోంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహిళా విద్యకు ఆంధ్రవిశ్వవిద్యాలయం అత్యంత ప్రాముఖ్యతను ఇస్తోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా 6 హాస్టల్స్‌ని గత నాలుగు సంవత్సరాల కాలంలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతీ విభాగంలో, హాస్టల్‌లో విద్యార్థినుల రెస్ట్‌రూమ్‌లను పూర్తిస్థాయిలో మార్పుచేసామన్నారు. ఏయూ పాలక మండలిలో సైతం అధికశాతం మంది మహిళలే ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా విద్యకు, మహిళా సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో సైతం 50 శాతం మంది మహిళలను నియమిస్తున్నారన్నారు.

ప్రతీ విద్యార్థి తమ జీవితాన్ని

(మిగతా 2లో)

## జోన్-4 అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కమీషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరపాలక సంస్థ 4 వ జోన్ అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి అధికారులకు ఆదేశించారు. గురువారం ఆయన జగదాంబ జంక్షన్ వద్ద గల సెమిటరీని, క్లాక్ టవర్, పూర్ణా మార్కెట్ నుండి ఇసుక కొండ సత్యనారాయణ స్వామి టెంపుల్ రోడ్డు అభివృద్ధి పనులను, జగదాంబ జంక్షన్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ, ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధి పనులను అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ పరిశీలనా కార్యక్రమంలో ముందుగా జగదాంబ జంక్షన్ వద్ద గల రెజిమెంటల్ లైన్స్ సెమిటరీని పరిశీలించి సెమిటరీ లోపల పూర్తిగా పేరుకు పోయిన వ్యర్థాలను పరిశీలించి వెంటనే తొలగించాలని, సెమిటరీ చుట్టూ వున్న కాంపౌండ్ వాల్ మరమత్తు పనులను చేపట్టాలని, జగదాంబ వద్ద క్లాక్ టవర్ జంక్షన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,

(మిగతా 2లో)

## జగన్మోహన్ రెడ్డికి సైనికుడిగా పని చేస్తా!

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సాక్షిగా పార్టీ కార్యకర్తలకు, మీడియాకు చెబుతున్నా.. ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం నేను సైనికుడుగా పని చేస్తాను. పార్టీ శ్రేణులంతా చేయి చేయి కలిపి జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుంటాం. జగన్మోహన్ రెడ్డి గెలుపు చారిత్రక అవసరం." అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కసింకోట మండలం పిసినికాడ గ్రామంలో గురువారం జరిగిన చేయూత సభలో ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. పేదల కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే, జగన్మోహన్ రెడ్డి పది అడుగులు ముందుకు వేసి పేదరికాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వైయస్సార్ చేయూత పథకం కింద ఒక్కో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళకు సంవత్సరానికి 75 వేల రూపాయలు చొప్పున, రాష్ట్రంలోని 27 లక్షల మంది మహిళల ఖాతాల్లో ఆయా మొత్తాన్ని జమ చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని జగన్ మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. అమ్మఒడి, రైతు భరోసా, ఆసరా, వైయస్సార్ చేయూత వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఆయన కొనియాడారు. ఇటువంటి పథకాలు దేశంలో ఎక్కడా లేవని ఆయన తెలియజేశారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో పేదల ఆర్థిక స్వావలంబన కోసం ఐదేళ్లలో 2,77,000 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన ముఖ్యమంత్రి ఎక్కడైనా, ఎవరైనా ఉన్నారా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ఈ పథకాల అమలులో ఎక్కడైనా అవినీతి జరిగిందా? పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా లబ్ధిని అందజేస్తున్నామని, ఈ పథకంలో ఎక్కడైనా అవినీతి



జరిగిందని ప్రతిపక్షాలు నిరూపించగలవా? అని అమర్నాథ్ సవాల్ విసిరారు. మన రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు తీరుపై దేశం మొత్తం మన రాష్ట్ర వైపే చూస్తోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా, జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి వచ్చినప్పుడు తనకు అధికారమిస్తే అనకాపల్లిని జిల్లా కేంద్రంగా చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని అనకాపల్లి మీ జిల్లా కేంద్రంగా చేసి ఉన్నతాధికారులందరినీ ప్రజలకు అందుబాటులో ఉంచారని, ఇటువంటి ఆలోచనను గత ప్రభుత్వాలు ఏమైనా చేశాయని ఆయన ప్రశ్నించారు. ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా 1500 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అమర్నాథ్ అన్నారు. అందుకే అనకాపల్లి వాసులు జగన్మోహన్ రెడ్డిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని అమర్నాథ్ అన్నారు.

(మిగతా 2లో)

## సవాల్ విసిరితే.. భారత్ దేనికైనా సిద్ధమే



**దిల్లీ:** సరిహద్దులో భిన్న సవాళ్లు ఎదురవుతోన్న వేళ.. వాటికి పదునైన జవాబు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. సవాళ్లు ఏ రూపంలో ఎదురైనా దీటుగా స్పందిస్తుందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ నిర్వహించిన 'డిఫెన్స్ సమ్మిట్'లో మాట్లాడిన ఆయన.. శాంతి సమయంలోనూ యుద్ధానికి సంసిద్ధతతో ఉండాలన్నారు. చైనా సరిహద్దులో కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు చోటుచేసుకుంటోన్న వేళ రక్షణమంత్రి ఈ విధంగా స్పందించారు.

'భూ, గగనతల, సముద్ర మార్గం.. ఇలా ఏవైపు నుంచి భారత్‌పై దాడి చేసినా మన దళాలు సరైన విధంగా స్పందిస్తాయి. మనం ఎవ్వరి భూభాగాన్ని ఆక్రమించలేదు. కానీ, ఎవరైనా మనపై దాడి చేస్తే దీటుగా సమాధానం చెప్పగల స్థితిలో ఉన్నాం. భారత్‌పై

(మిగతా 2లో)



## లబ్ధిదారుల పట్టాల పంపిణీకి విశిష్ట అతిథిగా విచ్చేసిన సీదిరి అప్పలరాజు



టిడ్కో గృహప్రవేశాల పండుగలో లబ్ధిదారుల పట్టాల పంపిణీకి విశిష్ట అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిధి నేటి ప్రారంభకులు రాష్ట్ర పశు సంవర్ధక శాఖామంత్రి వర్యులు మరియు స్థానిక శాసన సభ్యులు గౌరవ.శ్రీ. సీదిరి అప్పల రాజు ,టిడ్కో ఛైర్మన్ శ్రీ.జమ్మాన ప్రసన్న కుమార్ ,ఇతర ముఖ్య ప్రజా ప్రతినిధులు,టిడ్కో బోర్డ్ డైరెక్టర్స్ కు, అధికారులు అందరకీ ఘనస్వాగతం పలుకుతూ ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన టిడ్కో లబ్దిదారులు.

నేడు పలాసా పురపాలక సంఘం పరిధిలో బొడ్డపాడు ప్రాంతములో 912 గృహప్రవేశాలు జరిగిన పట్టణాలలో 40 వ పట్టణంగా మొత్తంగా కలిపి 1,22,280 అందులో సుమారుగా రాష్ట్రం మొత్తం మీద 65,000 వేలు టిడ్కో గృహాలను ఉచితంగా అందించి నేడు ఈ ప్రాంతాలలో 336 గృహాలు ఒక్క రూపాయికే అందించి 22 కోట్ల 80 వేల రూపాయలు మేర ఇక్కడి లబ్దిదారులకు ఆర్థిక ప్రయోజనం అందించడం జరిగింది.

పేదలకు సామాజిక గౌరవం కల్పించిన అభినవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి హర్షధ్వానాల మధ్య కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న ఫ్లెక్సీకు పూలభిషేకం చేసిన టిడ్కో లబ్దిదారులు.

ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిధి నేటి ప్రారంభకులు గౌరవ.శ్రీ.సీదిరి అప్పలరాజు గారు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ సుమారుగా 15లక్షలు విలువ చేసే సొంత ఆస్థిని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు అక్కా చెల్లెమ్మల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా అందజేస్తూ రాష్ట్రము మొత్తము మీద 1,43,600 మంది 300 చదరపు అడుగుల ఇళ్ళ లబ్దిదారులకు మోపిన ఆర్థిక భారాన్ని పూర్తిగా మాఫీ చేస్తూ నేడు ఆ లబ్దిదారులకు కేవలం ఒక్క రూపాయికే అన్ని హక్కులతో ఇళ్ళు ఇవ్వడం తద్వారా 9406 కోట్ల మేరకు ఆర్థిక ప్రయోజనము చేకూర్చడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే గత ప్రభుత్వం మోపిన ఆర్థిక భారములో 2.62లక్షల మంది టిడ్కో లబ్దిదారులకు సబ్సిడిల రూపములో 11672 కోట్లు,ముందస్తు వాటా ధనము చెల్లింపులో యాభై శాతం రాయితీగా 482 కోట్లు, ఉచిత రిజిస్ట్రేషన్ల రూపంలో 1200 కోట్లు, పాటు,మౌలిక వసతులకు మరో 3247 కోట్ల రూపాయలు, సబ్సిడీ మొత్తంగా చూస్తే 16,601కోట్ల భారాన్ని ప్రభుత్వమే బరించే విధముగా మీరు ఆశీర్వదించిన మన జగనన్న ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేయడం జరిగింది.

ప్రారంభించిన గృహాలలో గౌరవ.ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేయుట జరిగింది.

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగముగా టిడ్కో ఛైర్మన్ గారు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ,టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు సంబందించి చేకూరినటువంటి ఆర్థిక ప్రయోజనం మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రికి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సుపరెంటెన్డింగ్ ఇంజనీర్ డి. నరసింహమూర్తి, ఇంఛార్జి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కే.సీతారామ మూర్తి డిఈఈ హరి, డి సి ఓ మెప్మా సిబ్బంది, సి.ఎల్.టి.సి మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి మారుమూల గ్రామాల్లో కనీసపు సదుపాయాలు కల్పించండి మహా ప్రభో



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** మారుమూల గ్రామాల్లో కనీసపు మౌలిక సదుపాయాలు త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు సదుపాయాలు కల్పించండి మహా ప్రభో అంటూ కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం అవుట్ రిచ్ కార్యక్రమంలో భాగంగా అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పాచిపెంట శాంత కుమారి.! ఆదేశాల మేరకు హుకుంపేట మండలంలోని తీగల వలస గ్రామ పంచాయితీ కామయ్యపేట జంక్షన్ నుండి 3 కిలోమీటర్ల దూరం. దుగ్గం గ్రామం మరియు కొన్ని మారుమూల గ్రామాలను పర్యటించిన వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.! నేటి ప్రభుత్వాలు ఆదివాసీలపై వివక్షత చూపడం, గ్రామాబివృదిని నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం అన్నారు. ఆదివాసి మారుమూల గ్రామాల్లో కనీసపు త్రాగునీరు, రహదారులు, విద్యుత్ సదుపాయాలు కూడా కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతూ ఉన్నాయని ఇది చాలా దౌర్భాగ్యం అని వారు అన్నారు. ఆదివాసీల అభివృద్ధికై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ, ఆదివాసీల గ్రామాభివృద్ధిని మారుమూల గ్రామాలకు కనీసపు మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఈ సందర్భంగా వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకై కేటాయిస్తున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పంచాయతీ నిధులు ఏమవుతున్నాయో ఎటుదారి మళ్లిస్తున్నారో అగమ్య గోచరంగా ఉందన్నారు, తమను తామ గ్రామాభివృద్ధికి పట్టించుకునే నాధులే లేరని ప్రజా ప్రతినిధులు గాని ఉన్నతాధికారులు తమ గ్రామాలను పూర్తిగా పక్కన నట్టేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక పార్టీలను తరిమికొట్టి, ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి తమ ఓట్లు వేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా . రామలింగం. మజ్జి కొండబాబు సీదేరి ధనలక్ష్మి మజ్జి చిట్టిబాబు పాతుని గంగ భవాని గొల్లోరి సహదేవ్ పాతూని కుసమ్మ పాల్గొన్నారు.

## ఒడి దుడుకులు ఎదుర్కొనే శక్తిమంతులు స్త్రీమూర్తులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ నదులు పయని0చినట్లే, ఒడిదుడుకులను ఎదుర్కొగిలిగే శక్తిమంతులు స్త్రీమూర్తులు అని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత కొనియాడారు. గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న కలెక్టర్ హాజరైన మహిళలను ఉత్సాహ పరుస్తూ ప్రసంగించారు. ప్రపంచానికి రంగులు అద్దేది మహిళలు మాత్రమేనని, వారు ఎల్లప్పుడూ చిరునవ్వులతో జీవతంలో అనుకున్నది సాధించాలని సూచించారు. సహనమే స్త్రీ మూర్తికి బలమని, వారు శ్రమతో దేన్నైనా సాధించగలరని వివరి0చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ స్త్రీలను, వారి అభివృద్ధిని ఉదాహరించారు. ప్రతి మహిళా తాను సాధించాలనుకున్న టార్గెట్ చేరటానికి కృషి చేయాలని అందుకు ఒకే మంత్రం శ్రమ అని కలెక్టర్ విశదీకరి0చారు. ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో అక్కడ సకల దేవతలు నివసిస్తారని, ఎక్కడ పూజింప బడరో అక్కడ కార్యాలన్నీ నిష్ఫలాలని ఆర్యోక్తిని గుర్తు చేసారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో దేవుడు అమ్మ రూపంలో ఉన్నాడు కనుకనే మాతృదేవోభవ అని వేదాలు భోదించాయని, అటువంటి స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కలెక్టర్ సూచించారు.

సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మహిళల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. మహిళలు హద్దులు గీసుకోరాదని, భయం వీడి ముందడుగు వేయాలని, అప్పుడే అనుకున్నది సాధించగలరని వివరించారు.

ఐసిడిఎస్ అధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రపంచ మహిళాదినోత్సవ వేడుకలలో మినుములూరు సర్పంచ్ చిట్టెమ్మ, ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, జిల్లాలోని సిడిపిఓలు, సూపర్వై జర్లు, పలు పాటశాలల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లను మహిళలందరూ సత్కరించారు.

పంచాంగం
శుక్రవారం 08-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం
తిథి : బ. త్రయోదశి రా. 08.13
నక్షత్రం : శ్రవణం ఉ. 08.32
వర్జ్యం : ప. 12.17 ల 01.47

## పాడేరు లో లాభర్తీ సంపర్క అభియాన్‌లో లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు మండలం లో 270,271 బూత్ ల్లో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు లాభర్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం గురువారం బీజేపీ ఆలూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ అద్వర్యం లబ్దిదారుతో సంపర్క లో జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక లబ్ధిదారుల కేంద్రం నుంచి అమలు చేస్తున్న పథకాలు అందుకుంటున్న లబ్దిదారుల మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న పథకాలు వివరించారు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధులు, గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచితంగా బియ్యాన్ని ,జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సదుపాయాలు ఇంటిఇంటి కి, ప్రధానమంత్రి అవాస్ యోజన ఇళ్ళు మంజూరు చేస్తున్నారు అని వారికి తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు కేంద్ర ప్రభుత్వ పథకాలు పై కరపత్రాలు పంపిణీ చేశారు,కిసాన్ సమ్మన్ లబ్ధిదారులు ప్రధాన మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం కి మద్దతు ఇవ్వాలని కోరారు.

## దేవాలయ కేంద్రంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** దేవాలయ కేంద్రంగా వారం వారం భజన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, ఏకాదశి నాడు నగర సంకీర్తన ,ప్రతి రెండవ శనివారం సత్సంగం ఖశ్చితంగా జరుగుతూ ఉండాలని "సమరసత సేవా ఫౌండేషన్ "యలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు.మునగపాక మండలం మూలపేటలో గురువారం ఉదయం ఎస్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ధార్మిక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు బాగుండాలంటే దేవాలయాలు బాగుండాలని, దేవాలయాలలో నిత్యం ఆద్యాత్మిక కార్యక్రమాలు జరుగుతూ ఉండాలన్నారు. శివ తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## చంద్రబాబు పై విరుచుకుపడ్డ జగన్

తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు ఏ దేశంలో కూడా అమలు చేయలేదని గర్వంగా చెబుతామన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ,అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, చోడవరం శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మీ హృదయాలను గెలిచేందుకు వచ్చాను

పెడుతుందని మోదీ చెప్పారు.అభివృద్ధి చెందిన భారత దేశంలో అభివృద్ధి చెందుతున్న జమ్ము కశ్మీర్ అంతర్భాగం కావాలని ప్రధాని ఆకాంక్షించారు.

ఒకానొక సమయంలో జమ్మూ కశ్మీర్ ప్రజలు తాము పొందాల్సిన ఫలాలను పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాని మోదీ.ఒకానొక సమయంలో దేశం మొత్తం మీద చట్టం అమలవుతోంటే ఒక్క జమ్మూ కశ్మీర్ మాత్రమే నిర్లక్ష్యానికి గురైందన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలవుతోంటే.. జమ్ము కశ్మీర్‌లో మాత్రం ఇది సాధ్యమయ్యేది కాదని చెప్పారు.అయితే ఇప్పుడు కాలం మారిందని, ప్రభుత్వాలు మారాయని చెప్పిన ప్రధాని మోదీ జమ్మూ కశ్మీర్‌లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు.

ఆర్టికల్ 370 పై కాంగ్రెస్ దేశం మొత్తాన్ని తప్పుదోవ పట్టించిందని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు.ఈ రోజు పర్యాటక రంగంలో, పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించేందుకు తనకు మంచి అవకాశం దొరికిందన్నారు. జమ్మూ కశ్మీర్ కేవలం ఒక ప్రాంతం కాదని మొత్తం భారతదేశానికే ఒక తలమానికమైన ప్రదేశమని మోదీ గుర్తుచేశారు. ఉజ్వలమైన భారతదేశానికి జమ్ము కశ్మీర్ అభివృద్ధి ఎంతో కీలకమని ప్రధాని పేర్కొన్నారు. సరికొత్త జమ్మూ కశ్మీర్‌కు ఉజ్వల భవిష్యత్ ఉందన్న ప్రధాని.. పలు సవాళ్లను అధిగమించే శక్తి కూడా ఉందన్నారు. ఇక్కడ ప్రజల ముఖంలో చిరునవ్వు చూసి 140 కోట్ల మంది భారతీయులు సంతోషంతో ఉన్నారన్నారు.

అంతకుముందు ప్రధాని 1000 మంది కొత్తగా రిక్రూట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ లెటర్స్ అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు.

## ఖచ్చితంగా రాజకీయం చేస్తాం

మొదలైంది.

ముద్రగడ పద్మనాభంతో వైసీపీ నేతలు మిథున్ రెడ్డి, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దాపురం ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు, జగ్గంపేట ఇన్‌ఛార్జ్ తోట నరసింహం భేటీ అయ్యారు. సుదీర్ఘ మంతనాలు జరిపారు. వైసీపీలో చేరటానికి ముద్రగడ అంగీకరించారు. ఈ నెల 10న అమావాస్య తరువాత వైసీపీలో చేరిక పైన ప్రకటన చేయనున్నారు. ముద్రగడ కుమారుడికి కీలక పదవి ఇవ్వటంతో పాటుగా ముద్రగడకు తగిన ప్రాధాన్యత ఉంటుందని పార్టీ నేతలు హామీ ఇచ్చారు.

ముద్రగడతో జరిగిన చర్చల గురించి ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. సీఎం జగన్ ఆదేశాలతో ముద్రగడను కలిశామని చెప్పారు. ముద్రగడను వైఎస్ఆర్ సీపీలోకి ఆహ్వానించామని వెల్లడించారు. కాపుల రిజర్వేషన్ల కోసం ముద్రగడ ఉద్యమం చేశారని గుర్తు చేసారు. ముద్రగడకు పార్టీలోకి వస్తే సుముచిత స్థానం కల్పిస్తామని ప్రకటించారు. వైసీపీలో ముద్రగడ చేరేందుకు పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేయడం లేదు .తాను జనసేనలో చేరాలనుకున్నా.అటువైపు నుంచి స్పందన లేకపోవడంతోనే తప్పని సరి పరిస్థితుల్లో వైసీపీలో చేరాల్సి వచ్చిందని ముద్రగడ చెబుతున్నారు.

అందుబాటులో ఉన్న తన అనుచర వర్గంతో సమావేశం అయ్యారు. తమను గౌరవించే వారు ఆహ్వానించినప్పుడు వారితో కలిసి పని చేయాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఖచ్చితంగా రాజకీయం చేస్తామని ముద్రగడ వ్యాఖ్యానించారు. దీంతో, టీడీపీ - జనసేన కూటమి గోదావరి జిల్లాల్లో భారీగా ఆశలు పెట్టుకున్న సమయంలో ముద్రగడ చేరిక వైసీపీకి ఏ మేర కలిసి వస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## మహిళా విద్యకు ఏయూ అత్యంత ప్రాముఖ్యత ఇస్తోంది

మలచుకునే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్ జీవితం పట్ల ఉన్నతమైన కళలను కనడం అలవాటు చేసుకోవాలన్నారు. నెగెటివ్ ఆలోచనలను దరిచేరనివ్వవద్దన్నారు. విలువలకు వారధులుగా యువతరం నిలవాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ వ్యక్తిత్వం చాలా ప్రధానమన్నారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం అసాధ్యమన్నారు. థామస్ ఆల్వా ఎడిసన్‌ని తల్లి తీర్చిదిద్దిన విధానం విద్యార్థులకు వివరించారు.మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు ఆచార్య ఏ.పల్లవి నాలుగు రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల నివేదిక అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, టి.శోభశ్రీ, ఆచార్య ఎస్.కె భట్టి, ఆచార్య వి.విజయలక్ష్మి, పాలక మండలి సభ్యురాలు ఆచార్య పి.సునీత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సలహాదారు శ్రీదేవి, ఓఎస్డి ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. మహిళా అధ్యయన కేంద్రం పూర్వ సంచాల కురాలు డాక్టర్ పి.ఉష రచించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా వేదికపై ఆవిష్కరించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. వర్సిటీ మహిళా బోధన, బోధనేతర సిబ్బందిని ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## జోన్-4 అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కమీషనర్

పూర్ణా మార్కెట్ నుండి ఇసుక కొండ సత్యనారాయణ స్వామి దేవాలయానికి నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోనికి తీసుకురావాలని, జగదాంబ జంక్షన్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ లో పలు చోట్ల రోడ్డు విస్తరణ కొలతలను స్వయంగా పరిశీలించి రోడ్డు విస్తరణ, ఫుట్ పాత్ లు, కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగం లోనికి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీర్ సత్యనారాయణ రాజును, టౌన్ ప్లానింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు.

అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నందు జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ స్టేడియం ఆవరణలో వున్న డెబ్రిస్ ను, వినియోగం లో లేని వాహనాలను వెంటనే తొలగించే ఎర్పాట్లను చేయాలని జోనల్ కమీషనర్ పి వి వి డి ప్రసాద రావు ను కమీషనర్ ఆదేశించారు. అనంతరం స్టేడియం గ్రౌండ్ అంతటా బుల్ డోజర్ తో చదును చేయాలని, గేలరీలను, గేలరీల కింద వున్న గదులను మరమత్తులు చేపట్టి, స్నూకర్ టేబుల్స్, టేబుల్ టెన్నిస్, చెస్, కారమ్ బోర్డులు, బాక్సింగ్ రింగ్, జిమ్ రూమ్, టాయిలెట్ లు, అడ్మిన్ రూమ్ ను ఏర్పాటు చేయాలని, అలగే స్టేడియం గేలరీకి చుట్టూ వెనుక ఉన్న ఆవరణను పరిశీలించి ఆ ఖాళీ ప్రదేశాలలో రెండు టెన్నిస్ కోర్ట్ లు, రెండు క్రికెట్ కోర్ట్ లు, ఒక వాలీ బాల్ కోర్ట్, టర్ఫ్ బాల్ కోర్ట్, ఒక బాస్కెట్ బాల్, చిల్డ్రెన్ ప్లే ఏరియా, వంద కార్లకు సరిపడా పార్కింగ్ స్థలాన్ని, కెఫెటేరియా, మినియేచర్ మొక్కలతో కూడిన ల్యాండ్ స్కేపింగ్, కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమీషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోష్ కుమారి, ఎ.సి.పి. ఝాన్సీ లక్ష్మి, ఎ.ఎం.ఒ.హెచ్. రాజేష్, టి.పి.ఒ. వినయ్ ప్రసాద్, ఎ.ఇ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డికి సైనికుడిగా పని చేస్తా!

ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్ రెడ్డిని ఢీకొనేందుకు వస్తున్నాయని, అయినా ఆయన భయపడటం లేదని, భయం జగన్మోహన్ రెడ్డి డీఎన్ఏ లోనే లేదని అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి గెలుపు చారిత్రక అవసరమని ఇందుకు కార్యకర్తలు అంతా చేయికి చేయి కలిపి ఎన్నికల్లో తమ సత్తా నిరూపించాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు.

అనకాపల్లి సీటును భరత్ కి ఇచ్చారు కదా? తను ఎక్కడి నుంచి పోటీ చేస్తాను అంటూ పలువురు పదేపదే ప్రశ్నిస్తున్నారు దానికి నేను చెప్పే సమాధానం ఒకటే. నన్ను ఉమ్మడి విశాఖ జిల్లాకు వైసిపి డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గా జగన్ మోహన్ రెడ్డి నియమించారని ఆయన విజయం కోసం అవసరమైతే తాను పోటీ నుంచి కూడా తప్పుకోడానికి కూడా సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా అనకాపల్లి కసింకోట ప్రాంతాలలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అనకాపల్లి మార్కెట్ యార్డ్ లో కోల్డ్ స్టోరేజ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు కేటాయించాలని ముఖ్యమంత్రిని అమర్నాథ్ కోరారు. కసింకోట వద్ద శారదా బ్రిడ్జి మరమ్మతుకు మూడు కోట్ల రూపాయలు కావాలని, రేబాక, మధ్య డబుల్ రోడ్డు అభివృద్ధికి మరో మూడు కోట్ల రూపాయలు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా అనకాపల్లి-బఉలువాడ-తుమ్మపాల- బొజ్జన్న కొండ రోడ్డు అభివృద్ధికి నాలుగు కోట్లు కేటాయించాలని మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రిని కోరారు. కసింకోటలో నిర్మించిన జగనన్న ఇళ్ల కాలనీ వద్ద రిటైనింగ్ వాల్ నిర్మించడానికి ఆరు కోట్ల రూపాయలు కావాలని మంత్రి అమర్నాథ్ కోరగా వాటిని మంజూరు చేస్తున్నట్టు జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు.

**అమర్నాథ్, భరత్ నాకు ఇద్దరు తమ్ముళ్లు**

అమర్నాథ్, భరత్ నాకు ఇద్దరు తమ్ముళ్లు. ఎన్నికల్లో భరత్ విజయానికి పార్టీ శ్రేణులు అన్ని కష్టపడి పని చేయాలి. అమర్నాథ్ను నా గుండెల్లో పెట్టుకుంటాను. భవిష్యత్తులో అమర్ కు మంచి చేస్తాను' అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పడంతో సభ అంతా చప్పట్లతో మారుమోగిపోయింది.

## సవాల్ విసిరితే.. భారత్ దేనికైనా సిద్ధమే

ఎవరైనా కన్నెర్ర చేసి.. తప్పించుకునే పరిస్థితి లేదు' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గల్వాన్‌లో చైనా బలగాలతో చోటుచేసుకున్న ఘర్షణలో భారత సైన్యం చూపించిన తెగువను ప్రస్తావించిన ఆయన.. మనది ప్రస్తుతం బలహీన దేశం కాదన్నారు.కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రక్షణ రంగానికి మరింత ప్రాధాన్యత పెంచామని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆత్మనిర్భరతను ప్రోత్సహించామని, భారత్‌లో తయారీతోపాటు సైన్యం ఆధునికీకరణపై దృష్టి పెట్టామన్నారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను తీసుకొచ్చామని అన్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 08-03-2024


## ఋణాను బంధరూపేణా

కాకినాడలోని జగన్నాథపురం బ్రిడ్జి దిగి ఎడమచేతి వైపు వెళుంటే వేంకటేశ్వరస్వామి గుడికి ఎదురుకుండా కనబడుతూ ఉంటుంది బోర్డు మీద తెలుగులో వ్రాసిన రాజస్థానీ మిఠాయి దుకాణం అని. మిఠాయి దుకాణం అన్నాము కదా అక్కడ బోల్డు మిఠాయిలు ఏమీ ఉండవు. దొరికేది వేడి వేడి బెల్లంజిలేబి మాత్రమే. ఆ ఒక్క వెరైయిటీకే అక్కడ ఇసకేస్తే రాలనంత మంది జనం.

ఆ దుకాణం యజమాని పేరు ధరమ్ వీర్ సింగ్. 1971లో తన ముప్పై ఏళ్ళ వయస్సులో పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో రెండు కాళ్ళను మోకాళ్ళవరకూ దేశానికి ఇచ్చేసి... ఓ సైనికుడిగా గర్వంగా తిరిగిన ఊర్లో, సానుభూతిగా బతకడం ఇష్టంలేక... తల్లిని, భార్యను, పదేళ్ల కొడుకు మహావీర్ సింగ్ ని తీసుకుని మా కాకినాడకు వచ్చేశారు.

కాకినాడకు వచ్చిన మూడేళ్లకు చిన్న కొడుకు ఓంవీర్ సింగ్ పుట్టాడు.

మన కాళ్ళ మీద మనం నిలబడాలి అంటే మనకు ఉండవలసింది పట్టుదలే అని నిరూపిస్తూ తన భార్య, తల్లితో కలిసి మిఠాయి దుకాణం మొదలుపెట్టారు.

బంగారు రంగులో, బెల్లం పాకంతో... వేడి వేడిగా... కరకరలాడుతూ అమృతానికి సరిజోడులా ఉండే ఆ జిలేబి రుచి గుర్తుకు వస్తే చాలు మా కాకినాడ జనాలు ఆ దుకాణం దగ్గర జేరిపోయేవారు.

ప్రతీ ఆగష్టు పదిహేనుకి, జనవరి ఇరవై ఆరుకి తన దుకాణం దగ్గర జండా ఎగురవేసి అక్కడికి వచ్చే జనాలకు ఉచితంగా జిలేబి పంచేవారు.

సినిమా రోడ్డులో ఉండే కోకనాడ అన్నదాన సమాజంలో జరిగే నిత్యాన్నదానానికి ప్రతీ ఆదివారం తన వంతుగా పదికిలోల జిలేజీ ఇచ్చేవారు.

ఆయన గొప్పదనం.... చేతి రుచి రెండూ తెలిసిన మా కాకినాడ జనాలు ఆయన్ని ముద్దుగా జిలేబి సింగోరు అని పిలిచే వాళ్ళు.

అప్పుడెప్పుడో మల్లాడి సత్యలింగ నాయకర్ గారు కట్టించిన స్కూల్లో చేరి, బాగా చదివే పెద్ద కొడుకు మహావీర్ సింగుని ఎలాగైనా పూణే దగ్గర ఉన్న నేషనల్ డిఫెన్స్ అకాడిమీలో చేర్చి, మహా వీరుడులా చూడాలి అనుకునే వారు.

మనం అనుకున్నవి అన్నీ జరిగితే అది జీవితం ఎందుకు అవుతుంది. బాగా చదివే మహావీర్ తాను డాక్టర్ కావాలని కోరుకున్నాడు.

తన ఇష్టాన్ని తనలోనే ఉంచేసుకుని మహావీర్ ని అతను చదవాలి అనుకునే మెడిసిన్ లోనే చేర్చారు ధరమ్ వీర్ గారు.

అలుపన్నది తెలియని సూర్యుడు ఉదయిస్తూ... అస్తమిస్తూనే ఉన్నాడు. అతనితో కలిసి కాలం పరిగెడుతూనే ఉంది.

చదువులో అన్నకు తగ్గ తమ్ముడిగా ఉండేవాడు ఓంవీర్. చిన్నప్పటి నుండి లెక్కల్లో ఎంతో ముందు ఉండేవాడు. ఖాళీ దొరికినప్పుడల్లా కొట్లో ఉండి... అక్కడికి వచ్చే మనుషుల మనసులను చదవడం అలవాటు చేసుకోసాగాడు.

ఓరోజు ధరమ్ వీర్ గారి తల్లికి బాగా సుస్తి చేసింది. వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకెళ్ళారు. కానీ అక్కడ డాక్టర్లు ఏదో స్ట్రైక్ లో ఉండటంతో సమయానికి సరైన వైద్యం దొరకక ఆవిడ ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయింది.

జరిగిన సంఘటన ఆ తండ్రీ కొడుకుల మీద చాలా ప్రభావాన్నే చూపించింది.

మెడిసిన్ ఐన తర్వాత ఆ మిఠాయి దుకాణం దగ్గరే కేవలం ఐదు రూపాయల ఫీజుతో ఆసుపత్రిని మొదలుపెట్టారు మహావీర్ సింగ్. హస్తవాసి అంటారు చూడండి... అది నిజం అన్నట్లు ఎంతటి రోగమైనా సరే ఆయన చెయ్యి పడగానే తగ్గిపోయేది. అసలు ఆయన మన చేయి పట్టుకుంటే చాలు... మన రోగం సగం తగ్గిపోతుంది అనే నమ్మకం కలిగింది మా అందరికీ. నెమ్మదిగా ఆయన్ను మా కాకినాడ జనాలు ఐదు రూపాయల డాక్టరుగోరు అనడం మొదలుపెట్టారు.

తనకు మందుల కంపెనీలు శాంపిల్స్ గా ఇచ్చే మందులనే రోగులకు ఇచ్చేవారు. ఓ పాతిక రూపాయలు ఉంటేచాలు... ఆపరేషన్ కాని, ఎంత పెద్ద రోగానికైనా ఆయనతో వైద్యం చేయించుకోవచ్చు అనుకునేవాళ్ళు మావాళ్ళు.

దుకాణం పెట్టిన కొత్తలో రోజుకి పాతిక ముప్పై కిలోలు అమ్మే వ్యాపారం... ప్రస్తుతం రోజుకి మూడు వందల కిలోలకు పైగానే పెరిగింది.

దుకాణం నుంచి వచ్చే లాభాలలో చాలామటుకు ఆసుపత్రి నిర్వహణకే ఖర్చు పెట్టేవారు ఆ కుటుంబం.

ఆ రోజు రాత్రి కుటుంబం అంతా కలిసి భోజనం చేస్తున్న వేళ మహావీర్ గారు తమ్ముడు ఓంవీర్ కూడా తనలాగే డాక్టర్ చదివితే ప్రజలకు ఇంకా సేవ చెయ్యొచ్చు అన్నారు. అది విన్న ధరమ్ వీర్ గారు ఉబ్బితబ్బిబ్బైపోయి చిన్న కొడుకు వైపు చూశారు.

తనకు తినడానికి రొట్టెలు పెడుతున్న అమ్మకు, నమస్కరించి తండ్రి వైపు తిరిగి నేను డాక్టర్ అవ్వాలని అనుకోవడం లేదు అని ఓంవీర్ అనేసరికి అందరూ ఆశ్చర్యపోయారు.

అన్నయ్యా మీరు చేస్తున్న సేవ నిరాకాటంగా సాగాలి అంటే మన మిఠాయి దుకాణం కూడా కొనసాగుతూనే ఉండాలి. నేనూ చదువుకోసం దుకాణం వదిలేస్తే... నాన్నగారి తర్వాత మనం ఆ దుకాణాన్ని వదిలేసుకోవాలి. అలా చేస్తే ఇప్పుడు ఆసుపత్రి ద్వారా మీరు చేస్తున్న పనులు ఏమీ చేయలేము. మన ఆసుపత్రి ద్వారా మీరు చేసే సేవ ఎల్లకాలం జరగాలి అంటే... మన మిఠాయి దుకాణం కూడా ఎల్లకాలం నడవాలి. అందుకని నేను మిఠాయి దుకాణం బాధ్యతలు తీసుకుందాం అనుకుంటున్నా అన్నాడు.

చిన్నవాడైనా ఎంతో ముందు చూపుతో అతను చెప్పిన మాటలు వింటూ అందరూ ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు.

ఆ సంవత్సరం సంక్రాంతికి కాకినాడ ముస్తాబు అవుతోంది.

కాకినాడలోని జగన్నాథపురం బ్రిడ్జి దిగి ఎడమచేతి వైపు వెళ్తుంటే వేంకటేశ్వరస్వామి గుడికి ఎదురుకుండా కనబడుతూ ఉండే ఆ మిఠాయి దుకాణం, పక్కనే ఉన్న ఆసుపత్రి కొత్త రంగులు దిద్దుకుంటున్నాయి.

ఏ జన్మలోని ఋణానుబంధమో... ఊరు కాని ఊరు వచ్చి ఇక్కడి జనాల కోసం తపనపడే... జిలేబి సింగోరు, ఐదు రూపాయల డాక్టరు గార్ల ఋణం కాకినాడ జనాలు ఎప్పటికీ తీర్చుకోలేరు.

## ఐపీఎల్ మ్యాచ్ నిర్వహణకు భద్రతపై ప్రత్యేక దృష్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ వేదికగా ఈ నెల 31, ఏప్రిల్ 3న నిర్వహించనున్న ఐపీఎల్ మ్యాచ్ కోసం భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి సూచించారు. మ్యాచ్ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై చర్చించేందుకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ ఆపరేషన్స్ టీమ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రతా అనుమతులు, పారిశుధ్యం, టిక్కెట్ల విక్రయం, పార్కింగ్ తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అదేవిధంగా ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ సభ్యులు ప్రాక్టీసు చేయనున్న దృష్ట్యా ఆ మేరకు స్టేడియంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ట్రెజరర్ ఏ.వి.చలం, సీఈవో డా. ఎం.వి.శివారెడ్డి, సీఎఫ్ఓ ఎం.నవీన్ కుమార్, జనరల్ మేనేజర్లు ఎం.ఎస్.కుమార్, ఎస్.ఎం.ఎన్.రోహిత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాగరతీరా కలంజియా సమాఖ్య, ధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు చిన్న వాళతైర్, రజకవీధి సామాజిక భవనం లో 150 మంది కాలాంజీయం సంఘాల లీడర్స్ తో జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధి గా ఎంపీపీ సత్యనారాయణ హాజరు అయ్యారు. ఇంకా 20 వార్డ్ కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, జేసీఐ స్త్రీ సంకల్ప నుండి హెన్నా, అడ్వకేట్ అరుణ, వార్డ్ సీఓ ఇందివర, రత్న గారు అతిధులుగా హాజరు అయ్యారు.

సమాఖ్య కోఆర్డినేటర్ ధనలక్ష్మి ఈరోజు ఉమెన్స్ డే యొక్క ఉద్దేశం ను చెప్పారు లీగల్ సెల్ ఏర్పాటు మన సభ్యులకు అవసరం అని, ఇంటి తగాదాలకు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేదు అని మనకు ఒక జ్యూడిషల్ లీగల్ సెల్ అవసరం అని, ఏర్పాటు చేసుకుంటే మంచిదని చెప్పారు. హెన్నా మాట్లాడుతూ ఎడ్యుకేషన్ కి సంబందించి సహాయం చేయడానికి Effort అని చెప్పారు. వార్డ్ కార్పొరేటర్ లక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్నింట్లో ముందు ఉండాలని వాటికీ ప్రభుత్వం అందించే సేవలు వినియోగించు కోవాలని కోరారు.

ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా పక్ష పాతి అని పథకాలు అన్ని మహిళలకే ఇస్తున్నారు గనుక ఆలోచించి మంచి వారిని, పని చేసే వారిని ఎన్నుకోవాలని కోరారు... లీడర్స్ అందరు ఎంపీకి శాలువా తో సత్కరించారు. తరువాత సభ్యుల కు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు 50ఏళ్లకే పింఛను



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏది ఏమైనా నారా చంద్రబాబు నాయుడునీ ముఖ్యమంత్రి చెయ్యడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. టీడీపీ శ్రేణులు అధైర్య పడకండి అని , తాను అండగా ఉంటాననీ భరోసా ఇచ్చారు.టీడీపీ-జనసేన పొత్తు గెలుపు రాష్ట్రానికీ చారిత్రాత్మక అవసరం అని అన్నారు.టీడీపీ బీసీ డిక్లరేషన్ను టీడీపి శ్రేణులు ప్రజలందరికీ వివరించాలి అని కోరారు.ఈ రోజు అనకాపల్లి పట్టణంలోని స్తానిక పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో సమావేశం అయ్యారు.టీడీపీ అధికారం లోకి రాగానే బీసీలకు 50ఏళ్లకే పింఛను అందిస్తాం అని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే ఆదరణ పథకాన్ని పునరుద్దరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, కర్రి బాబీ, బిఎస్ ఎం కె జోగి నాయుడు, పెంట కోట రాము,పోలారపు త్రినాథ్, తలారి కాశీ నాయుడు, వేగి గోపీకృష్ణ,షేక్ బాబర్, ఎంపీటీసీలు తోటాడ విజయ్, కడిమి గణేశ్,మెడిశెట్టి నూకరాజు, బత్తుల రమేష్, కొన శ్రీను, మెడిశెట్టి సన్యాసి నాయుడు, ఆకుల నానాజీ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు పెద్దపీట



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్.చేయూత నాల్గవ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసిని కాడ గ్రామం నుండి ప్రారంభించారు. జిల్లాలో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యక్రమ0లో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, గ్రామీణభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మురళి, పలు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్. చేయూత పథకం నాల్గవ విడత క్రింద 53,735 మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ.100.75 కోట్లను మహిళల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టిన ఆ పథకం మహిళలకే చెందేలా అమలుచేయడం జరిగిందని తెలిపారు. అమ్మఒడి, విద్యా దీవెన, వసతిదీవెన, ఆసరా, చేయూతతో పాటు గృహాలను కూడా మహిళల పేరునే మంజూరుచేస్తున్న సంగతిని గుర్తుచేసారు. మహిళలకు ఇటువంటి కార్యక్రమాలు అమలుచేయడం వలన సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా దినోత్సవం రోజున ఈ కార్యక్రమం నిర్వహిచడం శుభాకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడు తుందన్నారు. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం ఆర్థికంగా అభివృద్ధి చెంది మన కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకంను తీసుకొని రావడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి.మురళి, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో పాదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోండి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఓటు హక్కు కలిగి ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పిలుపునిచ్చారు. గురువారం చేయూత కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన మహిళలకు ఓటు వినియోగంపై కలెక్టర్ అవగాహన కల్పించారు. గురువారము కలెక్టరేట్ సమావేశ మందిర0లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ఇ.వి.ఎం. యూనిట్లు, వివి పేట్ ల పనితీరును మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సక్రమంగా వినియోగించుకోవాలని, మనకు నచ్చిన నాయకుడిని మనమే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం మనకు భారోశా కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఎటువంటి భయం లేకుండా, ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా వారి ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. ఓటు వేసిన వారికే ఓటు పడుతుందా లేదా అనే అపోహకు తావు లేకుండా మనం వేసిన ఓటు వివి పేట్ లో మనం పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలూ తీసుకున్నామని, ఓటర్లందరూ సహకరించి అత్యధిక శాతం ఓటింగ్ లో పాల్గొనేలా చైతన్యవంతులు కావాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి వి.మురళి, ప్రత్యేక ఉప కలెక్టర్ వివిఎస్ శర్మ, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో పాదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా కొడుకు

కూతురు అమెరికాలో అమ్మ హనుమకొండలో కొడుకు ఇంగ్లండ్ లో తండ్రి ఇరుకు సందులో..

నువ్వు ఇన్ఫోసిస్ నాన్నకేమో క్రైసిస్ నువ్వు వీసాపై ఎక్కడో అమ్మ అంపశయ్యపై నువ్వు రావు రాలేనంటావు నిజానికి రావాలని అనుకోవు టికెట్ దొరకదంటావు.. సెలవు లేదంటావు.. వస్తే తిరిగి రావడం కష్టమంటావు.. నువ్వు వచ్చేదాక అమ్మ ప్రాణం పోనంటుంది.. నీ రాక కోసం ఆ కళ్ళు గుమ్మం వైపే.. రావని తెలిసినా నాన్న అమ్మకు ఆ కబురు చెప్పలేక.. కక్కలేక.. మింగలేక.. మంచం చుట్టూ అటూ ఇటూ అవతల ఆ తల్లి ఇంకాసేపట్లో అటో ఇటో..

వయసు వచ్చినప్పటి నుంచి డాలర్ డ్రీమ్స్.. పొద్దున లేస్తే ఆ ఊసే.. నీ కలల వెనకే తల్లిదండ్రుల పరుగు.. వారి ఆశలన్నీ నీ అమెరికా పయనంతోనే కరుగు..

బ్రతుకుతెరువంటూ నువ్వక్కడ.. గుండె బరువుతో వారిక్కడ..

మొదట్లో రోజూ ఓ వాట్సప్ కాలు రెండ్రోజులకో వీడియో ఫోను పోను పోను కొంత విరామం ఏంట్రా అంటే వర్కులోడు అప్పటికే నిద్ర లేచి ఉంటాడు నీలో ఓ మాయలోడు... అక్కడ కొనుక్కున్న కొత్త కారుతో నీ ఫొటో పోజు ఇక్కడ డొక్కు స్కూటర్ తో తంటాలే నాన్నకి ప్రతిరోజు..

ఈలోగా అన్నీ బాగుంటే పెద్దలు కుదిర్చిన పెళ్లి లేదంటే అక్కడే ఓ భామతో మేరేజ్..

అలికి కడుపో కాలో వస్తే ఆయాగా అమ్మకి వీసానాన్నకి నేను డబ్బులు పంపుతాలే అని భరోసా..!

ఎంత అమ్మయినా నీ పిల్లలకు నాన్నమ్మయినా ఆమె నాన్నకు భార్య అక్కడ పెద్దాయన రోజూ చెయ్యి కాల్చుకుంటున్నాడేమోనని ఒకటే బెంగ.. ఆ దంపతులను అలా వేరుగా ఉంచి మీ జంట మాత్రం టింగురంగ..

మొత్తానికి అలా అమ్మ అవసరం కొంత తీరాక అప్పుడిక ఆమె ఉంటే బరువు ఈలోగా ముగుస్తుంది ఆమె వీసా గడువు..

ఆమె చేతిలో టికెట్ నాన్నకిమ్మంటూ ఓ గిఫ్ట్ పేకెట్..

ఇటు నిన్ను వదలి వెళ్ళలేక అటు భర్తని విడిచి ఉండలేక చెమ్మగిల్లిన కళ్ళతో విమానం ఎక్కిన అమ్మకి తెలియదు అదే చివరి చూపని ఊరెళ్ళాక కమ్మేసిన జబ్బు నీళ్లలా ఖర్చయ్యే డబ్బు.. నువ్వు పంపుతావేమో.. కాని ఆ వయసులో నాన్నకు శ్రమ.. నువ్వు వస్తావని అమ్మకి భ్రమ.. వచ్చే ప్రాణం..పోయే ప్రాణం చివరకు అనివార్యమయ్యే మరణం.. వాడు వస్తున్నాడా.. ఏమంటున్నాడు.. ఊపిరి వదిలే వరకు అదే ప్రశ్నతో అమ్మ.. నిర్జీవమైన ఆ కళ్ళలో నీ బొమ్మ..

కొరివి పెట్టాల్సిన నువ్వు సీమలో నాన్న కర్మ చేస్తుంటే ఖర్మ కాలి చూసేస్తావు లైవ్ లో..

అస్తికల నిమజ్జనం అంటూ నాన్న కాశీకి పయనం అంత శ్రమ ఎందుకు.. పక్కనే ఉంది కదా గోదారని నీ అనునయం..

ఇప్పుడిక నాన్న కథ ఉన్న ఊరు కట్టుకున్న ఇల్లు ముఖ్యంగా ఆ ఇంట్లో అమ్మ జ్ఞాపకాలు వదిలి రాలేక ఒంటరి బ్రతుకు ఈడ్వలేక కష్టాలకు ఓర్వలేక.. ఓ రోజున ఆయన కథ కంచికి ఈసారి వస్తావు కొరివి పెట్టి ఊళ్ళో ఇల్లు అమ్మేసి ఉన్న ఊరు..కన్న తల్లి.. అన్నిటితో రుణం తెంచుకుని నేను ఎన్నారై.. మిగిలినవన్నీ జాన్తా నై..అంటూ పుట్టిన గడ్డను వదిలి పెట్టిన గడ్డకు శాశ్వతంగా వలస ఇదే కదా చాలామంది వరస..!!

## శివరాత్రి రోజున జాగారం చేయడం వల్ల కలిగే ఉపయోగాలేంటి..!

శివ భక్తిని చాటుకునే రోజు శివరాత్రి మహా పర్వదినాన ఆ దేవ దేవుని కరుణా కటాక్షాలను పొందేందుకు శివ మహా దేవుని ఆరాధన, జాగరణ చేస్తాం. అయితే ఇవి అన్నీ భక్తిని తెలుపుకునేందుకు గల మార్గాలు. ప్రతి శివాలయంలోనూ భక్తులు తన భక్తి ప్రపత్తులను చాటుకుంటూ ఉంటారు. ముఖ్యంగా ఈరోజున భక్తులు జాగరణ చేయడానికి ఉపక్రమిస్తారు. సాయంత్రం వరకూ శివుని ఆరాధించి, పూజించి, సాయంత్రం తరువాత స్వామి స్మరణలో రాత్రి అంతా నిద్రపోకుండా జాగరణకు కూర్చుంటారు. శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ స్వామిని ఆరాధించి, కీర్తిస్తారు. మహాశివరాత్రి రోజున కోరిన వరాన్ని ఇచ్చే రాత్రి ఈ మహా శివరాత్రి నిష్టతో ఆచరించే భక్తులకు కోరిన ప్రతి కోరికా ఆరాధన, ఉపవాసం, జాగరణ వంటివి మనస్సుమీద, శరీరం మీద ఏకాగ్రతను పెంచుతాయి. మనస్సు నిర్మలత్వంతో భక్తిలో మునిగిపోతుంది. మహాశివరాత్రి రోజు సాయంత్రం గుడికి వెళ్లి పూజలు నిర్వహించి ఆ తర్వాత శివుని తలచుకుంటూ శివ మంత్రాలు, శివపురాణాలు పఠిస్తూ రాత్రంతా జాగారం చేస్తారు. రాత్రంతా శివుడికి మేల్కొని పూజిస్తే మనం అనుకున్నది జరుగుతుందని నమ్ముతారు.

ఇలా మెలకువగా ఉండడానికి కారణం ఏంటో తెలుసా?

కోరిన కోరిక సాధించుకునే విషయంలో శివుడు అండగా ఉంటాడనే నమ్మకం ఇది. ఇదే నమ్మకం శరీరంలో బలం, మానసిక బలం, సంకల్పాన్ని కలిపి ఇస్తుంది. ఆ భగవంతుని అనుగ్రహమే అందుకు కారణమని ఆధ్యాత్మిక పెద్దలు బోధిస్తుంటారు. శివుని శివరాత్రి రోజున మనసారా పూజిస్తే.. ఉపవాసం తరువాత రాత్రికి ధ్యానంలో వెన్నెముకను సరళ రేఖలో ఉంచడం శక్తిని పెరిగేలా చేస్తుంది. దీనితో శరీరం, మనస్సు శక్తి స్థాయిలు పెరగడం ప్రారంభిస్తాయి. ఈ శక్తి పెరుగుదల శాంతి, మోక్ష జీవితాన్ని పొందవచ్చు.

మహాశివరాత్రి సమయంలో గ్రహాల కూటమి కూడా మారుతుంది. మనం నిటారుగా వెన్నెముకతో కూర్చున్నప్పుడు, గ్రహాల అమరిక కుండలినీ శక్తి వలె మన ప్రాణశక్తిని పెంచుతుంది. యోగులు, మునులు చాలా మంది ఈ మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉండి ముక్తిని పొందారు.

ఎన్నో అద్భుతాలు చేయగల రాత్రి ఇది..

శివరాత్రి అనేది సంవత్సరంలో ఒక రోజు మాత్రమే కాదు.. శివరాత్రి ప్రతి నెలలో ఒక రోజు వస్తుంది. అది అమావాస్య ముందు రోజు అవుతుంది. అమావాస్య కంటే శివరాత్రి రోజు చీకటిగా ఉంటుంది. సంవత్సరంలో వచ్చే 12 శివరాత్రిలలో అత్యంత శక్తివంతమైనది మార్చిలో వచ్చే శివరాత్రి. అందుకే మహాశివరాత్రి అంటాం.

లోతైన అర్థం దాగి ఉంది..

సాధారణంగా శివరాత్రిని రాత్రిపూట జరుపుకుంటాం. మనం చీకట్లో ఎందుకు జాగరణ ఉండాలంటే కొన్ని కారణాలు ఉన్నాయి. చీకటి అనేది చీకటిలోనే ఈ ప్రపంచం నిర్మితమైందని అర్థం చేసుకోవాలి. మారుతున్న కాలంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు కూడా విశ్వంలోని అన్ని వస్తువులు శూన్యం నుండి పుట్టినవే. అలాంటి శూన్యాన్ని మనం శివునిగా పూజిస్తాం, ఆరాధిస్తాం. దీన్ని అర్థం చేసుకోవడం వల్ల మనస్సు ఆనందం, సంతోషం అనే భావనలకు లోనవుతుంది.

# చిన్న వయస్సులో గుండె సమస్యలకు కారణాలు



శరీరంలో గుండె ఎంతో ముఖ్యమైన భాగం. మన శరీరం అంతటికీ గుండె రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం ద్వారా ఆయా శరీర భాగాలకు ఆక్సిజన్ అందించడంలో దీని పాత్ర చాలా కీలకమైంది. గుండెలో చిన్న సమస్య ఉన్నా ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గుండె సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఇంతకు ముందు వయసు పైబడిన వారు మాత్రమే గుండె జబ్బులు, గుండెపోటుకు గురయ్యేవారు. ఇప్పుడు యువతలోనూ గుండెపోటు మరణాలు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా మరణించారు. ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, శ్రమ అధికమైనా గుండె సమస్యలకు దారితీస్తుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మనకు ఎంతగానో ఇష్టమైన ఆహార పదార్థాలు, మన హృదయానికి శత్రువని తాజా అధ్యయనంలో తేలింది. మీరు పాస్తా, పేస్ట్రీలు, వైట్ రైస్ తినడానికి ఇష్టపడితే.. మీ గుండె ధమనులు చిన్న వయస్సులోనే పనిచేయడం మానే స్తాయి. దీనిని మెడికల్ భాషలో ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని అంటారు.

**ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అంటే** చిన్న వయసులోనే గుండె సమస్యలు రావడాన్ని ప్రీమెచ్యూర్ హార్ట్ డిసీజ్ అంటారు. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఈ వర్గంలో వస్తుంది, దీనిని CAD అని కూడా పిలుస్తారు. CAD కారణంగా ధమనులలో (అథెరోస్క్లెరో సిస్) ఫలకం ఏర్పడుతుంది. దీని కారణంగా గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది.

45 కంటే తక్కువ వయస్సు ఉన్న పురుషులు, 55 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న స్త్రీలలో కరోనరీ ధమనుల సంకుచితం వల్ల ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ వస్తుంది.

**అధ్యయనం ఏమి చెబుతోంది?** కొన్ని రకాల ధాన్యాలు మన గుండె పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, మరి కొన్ని గుండె ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయని మన ఆహార అలవాట్లపై ఆ అధ్యయనం నిర్వహించారు. శుద్ధి చేసిన ధాన్యాలు గుండె ధమనులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ పరిశోధనలో స్పష్టమైంది. అదే సమయంలో, తృణధాన్యాలు CAD ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ పేషెంట్స్, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు నింపిన ప్రశ్నాపత్రం ఆధారంగా ఇది తేల్చారు. శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక మొత్తంలో చక్కెర, నూనె తీసుకుంటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఇస్ఫాహాన్ యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ పరిశోధకుడు మహ్మద్ అమీన్ ఖజావి గస్కరీ వివరించారు.

**ఈ ఆహారం మీ గుండెకు శత్రువు** శుద్ధి చేసిన ధాన్యాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ లిస్ట్‌లో వైట్ రైస్, వైట్ బ్రెడ్, మైదా, పాస్తా, నూడుల్స్, బంగాళాదుంప చిప్స్ ఉన్నాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే స్వీట్స్, బేగెల్స్, కేకులు, వాఫ్ఫుల్స్, పేస్ట్రీలకు దూరంగా ఉండాలి. స్మూతీస్, ఫ్లేవర్డ్ యోగర్ట్, స్పోర్ట్స్ డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలి.

**ఇవీ ప్రమాదకరమే** స్మోకింగ్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ కారణంగానూ PCAD, CAD వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**ఈ ఆహారం మంచిది** శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే.. చిన్నవయస్సులోనే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో తృణధాన్యాలు చేర్చుకుంటే గుండెను రక్షించుకోవచ్చు.

# ముఖంలో సన్నని చర్మ రంధ్రాలు

ప్రతి ఒక్కరూ మృదువైన, మరియు మెరిసే ఛాయను కోరుకుంటారు. అయితే ముఖంపై పెద్ద రంధ్రాలు ఉండటం వల్ల ఎవరికైనా అందం దెబ్బతింటుంది. ఇది చర్మం యొక్క ఆకృతిని మారుస్తుంది. జన్యుపరమైన కారకాలు, కొల్లాజెన్ లేకపోవడం మరియు అధిక సూర్యరశ్మి కారణంగా మీ ముఖంపై పల్లములు ఏర్పడవచ్చు. ఇటువంటి పెద్ద రంధ్రాలు చాలా సాధారణ చర్మ సమస్య.

ఇది ఎక్కువగా జిడ్డు చర్మం ఉన్నవారిలో కనిపిస్తుంది. అధిక సెబమ్, మురికి మరియు బ్యాక్టీరియా చర్మంపై పేరుకుపోవడం వల్ల ముఖ రంధ్రాలు పెద్దవిగా కనిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవడంలో మీకు సహాయపడే అనేక ఉత్పత్తులు మార్కెట్లో ఉన్నప్పటికీ, ఇంటి నివారణలను ఉపయోగించి మీ చర్మాన్ని క్లియర్ చేయడం సాధ్యపడుతుంది. మీ ముఖంపై ఉన్న చర్మాన్ని తొలగించడంలో మీకు సహాయపడే కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి.

**టమోటా** : టొమాటోలను గుజ్జులా చేసుకోవాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. చర్మ రంధ్రాలను తగ్గించడానికి మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో తర్వాత చల్లటి నీటితో కడగాలి. మీరు జిడ్డుగల చర్మం కలిగి ఉంటే టొమాటో గుజ్జులో ఓట్స్ జోడిం చండి. మీ చర్మం పొడిగా ఉంటే, చర్మాన్ని తేమగా మార్చడానికి మీరు పెరుగును జోడించవచ్చు.

**నిమ్మకాయ** : ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు అర నిమ్మకాయ రసాన్ని తీసుకుని కాటన్ క్లాత్‌తో ముఖానికి పట్టించాలి. ఈ సహజ మార్గం మీ చర్మ రంధ్రాలను అన్‌క్లాగ్ చేస్తుంది మరియు మచ్చలను తేలిక చేస్తుంది. మీకు సెన్సిటివ్ స్కిన్ ఉంటే నిమ్మరసాన్ని నీటిలో కలిపి అప్లై చేయండి.

**ఓట్స్ మరియు చిక్‌పీస్**: చర్మానికి మంచి టోనింగ్ పదార్థాలు. వీటికి కొద్దిగా నిమ్మరసం, రోజ్ వాటర్ మరియు పెరుగు వేసి, ఈ పేస్ట్‌ను చర్మంపై రాయండి. ఈ ప్యాక్ ఆరిపోయాక కడగాలి. ఇది రంధ్రాలను టోన్ చేస్తుంది మరియు పిట్టింగ్ తగ్గిస్తుంది.

**గుడ్డు పచ్చసొన** : గుడ్డులోని పచ్చసొనను కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి చర్మంపై అప్లై చేయడం వల్ల చర్మపు రంగు మెరుగు పడుతుంది మరియు రంధ్రాల సైజు తగ్గుతుంది. గుడ్డు పచ్చసొనను ఉపయోగించడం ద్వారా మీరు మీ ముఖంపై పల్లాలను తగ్గించుకోవచ్చు.

**పాల ఐస్ క్యూబ్**: మీరు కొంచెం పాలు తీసుకొని ఐస్ క్యూబ్స్ తయారు చేసి మీ ముఖం మీద 2 నిమిషాలు మసాజ్ చేయండి. పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మ రంధ్రాలను తగ్గించి, చర్మాన్ని కాంతి వంతంగా మారుస్తుంది.

**తేనె**: చర్మ రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడానికి మరియు చర్మం జిడ్డును తగ్గించడానికి తేనె మంచిది. దీన్ని ఏదైనా ఫేస్‌మాస్క్‌తో అప్లై చేయవచ్చు లేదా కొద్దిగా నిమ్మరసంతో నేరుగా చర్మంపై అప్లై చేయవచ్చు. దీన్ని మీ ముఖంపై మసాజ్ చేసి కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచండి. మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడగాలి.

**ఎక్స్ఫోలియేషన్** : ముఖంపై పెద్ద రంధ్రాలను తగ్గించడానికి ఎక్స్‌ఫోలియేషన్ మరొక మార్గం. ధూళి, అదనపు నూనె మరియు చనిపోయిన చర్మ కణాలు రంధ్రాల చుట్టూ నిర్మించబడతాయి మరియు అవి నిజంగా ఉన్నదాని కంటే పెద్దవిగా కనిపిస్తాయి. ఎక్స్‌ఫోలియేషన్ ఈ పెద్ద రంధ్రాలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

**ఆపిల్ సైడర్ వెనిగర్** : యాపిల్ సైడర్ వెనిగర్ ప్రకృతి స్కిన్ టోనర్. యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ మైక్రోబయల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది, ఇది మొటిమలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది చర్మం యొక్క pH సమతుల్యతను పునరుద్ధరిస్తుంది, పెద్ద రంధ్రాలను తగ్గిస్తుంది మరియు చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్‌ను రెండు టీస్పూన్ల నీటిలో కలపండి. కాటన్ క్లాత్‌ని ముంచి మీ ముఖంపై అప్లై చేయండి. కడిగే ముందు ఐదు నుండి పది నిమిషాలు అలాగే ఉంచండి. అప్పుడు ఎప్పటిలాగే చర్మాన్ని తేమగా చేయండి.

**షుగర్ స్క్రబ్** : చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో మరియు రంధ్రాల నుండి అదనపు నూనె మరియు చెత్తను తొలగించడంలో చక్కెర బాగా పనిచేస్తుంది. చక్కెర స్క్రబ్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించవచ్చు. నిమ్మకాయను సగానికి కోసి ఒక ముక్క తీసుకుని అందులో చక్కెర వేయాలి. దీన్ని మీ ముఖంపై అప్లై చేయండి. దీన్ని చర్మంపై 15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. మీకు కావాలంటే ఈ స్క్రబ్‌కి కొంచెం ఆలివ్ ఆయిల్ కూడా జోడించవచ్చు.



వంట సోడా, బేకింగ్ సోడా మీ చర్మంపై చక్కెర మాదిరిగానే ప్రభావం చూపుతుంది. ఇది చర్మం యొక్క pH స్థాయిని సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు మరియు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు టేబుల్ స్పూన్ల గోరువెచ్చని నీటిలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి, ఆ మిశ్రమాన్ని వృత్తాకారంలో మసాజ్ చేయడం ద్వారా మీ ముఖంపై అప్లై చేయండి. ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి కనీసం మూడు నుండి నాలుగు సార్లు ఇలా చేయండి.

**ముల్తానీ మిట్టి** : ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఇంటి నివారణగా బాగా ప్రాచుర్యం పొందింది. ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది మరియు అదనపు నూనెను సులభంగా గ్రహిస్తుంది. ఒక టీస్పూన్ రోజ్ వాటర్‌తో ముల్తానీ మిట్టిని మిక్స్ చేసి, ఈ పేస్ట్‌ను మీ ముఖానికి సమానంగా అప్లై చేయండి. పూర్తిగా పొడిగా ఉండనివ్వండి. వృత్తాకార కదలికలో నీటితో మీ ముఖాన్ని స్క్రబ్ చేయండి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శు భ్రంగా కడుక్కోవాలి.

**ఇతర మార్గాలు** : ఎల్లప్పుడూ ఆయిల్ బేస్డ్ స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ బదులు వాటర్ బేస్ స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ వాడండి. స్కిన్ పిట్‌లను మూసివేయడానికి కోల్డ్ కంప్రెస్‌లు మరియు ఐస్ ప్యాక్‌లు అనువైనవి. తగినంత నీరు త్రాగండి మరియు మీ ఆహారంలో ఫైబర్ పుష్కలంగా చేర్చండి. ఎల్లప్పుడూ సన్‌స్క్రీన్‌ని అప్లై చేయండి. సూర్యరశ్మికి ఎక్కువగా బహిర్గతం అవ్వడం వల్ల ముఖ రంధ్రాలు విస్తరిస్తాయి.

# డయాబెటిస్‌కు ఆయుర్వేద పరిష్కారం



జీవనశైలిలో మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డయాబెటిస్ ఒకటి. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రిచడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు 'BGR-34' అనే ఆయుర్వేద ఔషధం కనుగొన్నారు. దీర్ఘకాలికంగా డయాబెటిస్‌తో బాధపడేవారికి, అధిక బరువు సమస్య ఉన్నవారికి ఈ మెడిసిన్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యుల బృందం వెల్లడించింది. ఈ ఔషధం జీవక్రియను మెరుగుపరచి అధిక బరువు సమస్యను దూరం చేస్తుందని స్పష్టం చేశారు.

దీనికి మూడేళ్ల సమయం పట్టిందని బృందం వెల్లడించింది. కేవలం BGR-34 మెడిసిన్ వాడితే ప్రభావవంతంగా పనిచేస్తుందా? వేరే అలోపతీ మెడిసిన్స్ కాంబినేషన్‌లోనూ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందా? దాని ప్రభావం ఏ మేరకు ఉంది? అనే అంశాలపై ఈ పరిశోధన జరిగింది. ఈ అధ్యయనం రిజల్ట్స్ చాలా ఆశ్చర్యంగా ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. కేవలం శరీర బరువు తగ్గించడమే కాకుండా, హార్మోనల్ ప్రొఫైల్‌ను మాడ్యూలేట్ చేసి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్‌ను తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తుందని గుర్తించారు.

**ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది** : ఈ ఔషధం హార్మోన్ల ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిని కూడా నియంత్రిస్తుందని అధ్యయనంలో గుర్తించారు. లెప్టిన్ మార్కర్‌ను కూడా తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి మంచిది కాదు. కంట్రోల్ లిపిడ్ ప్రొఫైల్ గుండె జబ్బులను దూరంగా ఉంచుతుంది. అయితే హార్మోన్ల ప్రొఫైల్‌లో ఆటంకాలు నిద్రకు అంతరాయం కలిగిస్తాయి.

**మూడు నెలల్లో కంట్రోల్‌లో ఉంటుంది**: మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తించింది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు డయాబెటిస్ లక్షణాలతో పోరాడతాయని స్పష్టం చేసింది.

**ఏ మూలికలతో తయారు చేశారు**:

BGR-34 ఆయుర్వేద ఔషధం తయారు చేయడానికి అనేక మూలికలను వినియోగించారు. దీని తయారీలో తిప్పతీగ, విజయ్‌సర్, ధరుహరిదా, మంజిష్ట వంటి మూలికలు వాడారు.

# రాత్రుళ్లు చపాతీలు తింటున్నారా?



బరువును నియంత్రణలో ఉంచేందుకు, బాడీని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఇటీవల చాలామంది రాత్రివేళల్లో వైట్ రైస్‌కు బదులుగా చపాతీలు తింటుంటారు. అయితే బరువును కంట్రోల్‌లో పెట్టుకునేందుకు ఇలా ఉన్న ఫళంగా రాత్రి వేళల్లో వైట్ రైస్ మానేయడం మంచిది కాదని డాక్టర్లు అంటున్నారు. డైట్‌లో భాగంగా ఒక పూట మొత్తంగా రైస్ మానేయడం కంటే అన్నం తక్కువ తీసుకుని ఆ స్థానంలో చపాతీలు తినాలని సూచన.

ఇదిలా ఉంటే రాత్రుళ్లు వేడివేడిగా చపాతీలు చేసుకుని తినడం కంటే నిల్వ ఉన్న చపాతీలు తింటే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే అప్పటికప్పుడు చేసిన చపాతీల్లో నూనె కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా ఎక్కువ సేపు నిల్వ ఉండే ఆహార పదార్థాలలో పోషకాలు అంతమైపోతాయి.

అయితే చపాతీలు, రోటీలు ఎంత ఎక్కువ సేపు నిల్వ ఉంటే ఆరోగ్యానికి అంత మంచిదని డాక్టర్లు తెలిపారు. అందుకే రాత్రిపూట నిల్వ ఉంచిన చపాతీలు తినాలని అలా తినడం వల్ల బ్లడ్ ప్రెషర్, అల్సర్స్, గ్యాస్ వంటి కడుపు సంబంధిత రోగాలు దరికి చేరవని వైద్య నిపుణులు అంటున్నారు. మరోవైపు రక్త హీనతతో బాధపడుతున్న వారికి కూడా చపాతీలు తినడం వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందట.

# రోజూ మొబైల్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?

ఈ మధ్యకాలంలో ఫేస్‌బుక్‌లో ఒక పోస్ట్ వైరల్ అవుతోంది. రోజు సెల్‌ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వచ్చే రిస్క్ 40 పెరుగుతుందని ఓ పోస్ట్ పెట్టారు. యాంటీ - రేడియేషన్ గ్యాడ్జెట్స్ అమ్మే ఈఎంఎఫ్ ప్రొటెక్షన్ సంస్థ ఈ పోస్ట్ క్రియేట్ చేసింది. ఆ పోస్ట్‌ను సమర్థిస్తూ. ఫేస్‌బుక్‌లో మరికొన్ని పోస్టులు కూడా పెడుతున్నారు. అసలు ఈ పోస్ట్‌లో ఎంత నిజం ఉంది. ఫోన్లు వాడితే నిజంగా బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాన్ని ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏమిటి?**

ట్యూమర్ అంటే నియంత్రణ లేకుండా, అసాధారణంగా కణాలు పెరిగిపోవటం. ఇవన్నీ ఒక ముద్దలా తయారవుతుతాయి. సాధారణంగా మన శరీరంలో కణాలు ఒక దశకు వచ్చాక చనిపోతాయి. వీటిని భర్తీ చేయడానికి, కొత్త కణాలు పుడతాయి. కొన్నిసార్లు ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. పాత, దెబ్బతిన్న సెల్స్ మరణించకపోయినా వాటి స్థానంలో కొత్త కణాలు పుట్టుకొస్తుంటాయి. ఇవే ఒకదగ్గర పోగుపడుతూ చివరికి ట్యూమర్‌లా మారతాయి. బ్రెయిన్‌లోనూ ట్యూమర్ రావచ్చు. దీన్నే బ్రెయిన్ ట్యూమర్ అంటారు. మెదడు కణితులు అక్కడే పుట్టుకురావొచ్చు (ప్రైమరీ). కొన్ని కణితులు ఇతర అవయవాల నుంచి వచ్చి మెదడులో ప్రవేశించవచ్చు (సెకండరీ). వీటినే బ్రెయిన్ మెటాస్టాటిస్ ట్యూమర్లనీ అంటారు. బ్రెయిన్ ట్యూమర్ ఉంటే తలనొప్పితో పాటు వాంతులూ వస్తాయి. వికారం అధికంగా ఉంటుంది. ఫిట్స్, కాళ్లు, చేతులు బలహీనంగా ఉండటం, చూపు మందగిం చడంతో పాటు వినికిడి సమస్య కూడా ఏర్పడుతుంది.



**సెల్ ఫోన్ రేడియేషన్, బ్రెయిన్ ట్యూమర్‌కు లింక్ ఉందా?**

దీనికి కచ్చితమైన ఆధారాలు లేవు. సెల్‌ఫోన్ రేడియేషన్ బహుశా క్యాన్సర్ కారకం అని 2011లో ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. బ్రెయిన్ క్యాన్సర్, సెల్ ఫోన్ వాడకంపై పరిశోధనలు చేయడానికి ఎన్నో సవాళ్లు ఉన్నాయని వర్కింగ్ గ్రూప్ శాస్త్రవేత్తలూ అంటున్నారు. సెల్ ఫోన్ వాడకం, బ్రెయిన్ ట్యూమర్ మధ్య సంబంధం ఉందా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు జరిగాయి. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది డానిష్ రీసెర్చ్, కోహోర్ట్ స్టడీ, మిలియన్ ఉమెన్స్ స్టడీ, ఇంటర్‌ఫోన్ స్టడీస్ గురించి. ఈ అధ్యయనాలలో సెల్ ఫోన్ రేడియేషన్ బ్రెయిన్ ట్యూమర్‌కు కారణం అవుతాయని ఎలాంటి ఆధారాలు చూపలేకపోయాయి.

సెల్ ఫోన్ రేడియేషన్ మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎలాంటి ఆధారాలు చూపలేదు. కొత్తగా గుర్తించిన ఆరోగ్య ప్రమాదాలపై యూరోపియన్ కమీషన్ 2015 నియమించిన శాస్త్రీయ కమిటీ కూడా రేడియోఫ్రీక్వెన్సీ ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్‌కు ఎఫెక్ట్ అయితే బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరగదని స్పష్టం చేసింది. సెల్‌ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ రిస్క్ పెరుగుతుందని ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడిస్తున్నారు.

# ఎలా తింటున్నామన్నదే ముఖ్యం



బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ప్రతి ఒక్క గింజను లెక్కించి తింటారు. ప్రజలు బరువు తగ్గడం పట్ల చాలా నిమగ్నమై ఉంటారు. వారు ప్రతి ఒక్క బైట్‌లోని క్యాలరీల సంఖ్యను లెక్కిస్తూనే ఉంటారు. ఆహారంలో తక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల బరువు తగ్గడం ప్రభావవంతంగా ఉంటుందనేది నిజం, కానీ మీరు తినడం, త్రాగడం మానేయాలని దీని అర్థం కాదు. తక్కువ కేలరీల తీసుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వివిధ ఆహారాల వినియోగం ఆకలి, హార్మోన్లపై వేర్వేరు ప్రభావాలను కలిగి ఉంటుంది. అన్ని ఆహారాలలో ఒకే కేలరీలు ఉండవు. నిజం చెప్పాలంటే మీరు కూడా కేలరీలను లెక్కించే బదులు, బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక పద్ధతులను అనుసరించవచ్చు.

కేలరీలను లెక్కించకుండా కొన్ని సులభమైన పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు బరువును తగ్గించుకోవచ్చు. ఈ పద్ధతులు హార్మోన్లను ఆప్టిమైజ్ చేస్తాయి, ఆకలిని అణచి వేస్తాయి. జీవక్రియను పెంచుతాయి. నిపుణులు మీరు మీ కేలరీలను పిచ్చిగా పర్యవేక్షించాల్సిన అవసరం లేని మూడు మార్గాలను సూచిస్తున్నారు.

**ప్లేట్‌ను ఇలా సిద్ధం చేయండి**: మీరు బరువును నియంత్రించాలనుకుంటే, ప్లేట్‌లో పూర్తి పోషకాలను చేర్చుకోండి. ప్లేట్‌లో ఒక సర్వింగ్ ప్రొటీన్, ఒక సర్వింగ్ పిండి పదార్థాలు, ఒక సర్వింగ్ కూరగాయలు, తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారంను సిద్ధం చేసుకోండి. ప్లేట్‌లో ఈ పోషకాలన్నీ తింటూ మంచి ఆహారం తీసుకుంటే మీ బరువు అదుపులో ఉంటుంది.

**నెమ్మదిగా తినండి: కడుపు నిండిన వెంటనే ఆపివేయండి**: నిపుణుల అభిప్రాయం ప్రకారం, బరువు తగ్గాలనుకునే వారు ఆహారాన్ని కనీసం 10 సార్లు నమిలి తినాలి. ప్లేట్ నిండుగా ఉంది కాబట్టి మీరు తినాలి అని ఆలోచించడం మానేయండి. కడుపు నిండిన తర్వాత కూడా ఎక్కువ తింటే స్థూలకాయం పెరుగుతుంది.

**సాధారణ మార్పులు చేయండి, బరువు నియంత్రణలో ఉంటుంది**: మీ ఆహారంలో కొన్ని సాధారణ మార్పులు చేయడం ద్వారా, మీరు మీ బరువును సులభంగా నియంత్రించ వచ్చు. నిపుణులు సాధారణంగా తీసుకునే కొన్ని ఆహారాలను తక్కువ కేలరీల ఆహారాలుగా మార్చాలని సూచిస్తున్నారు. మీరు చిన్న సేర్విన్స్లో ఆహారాన్ని తీసుకుంటారు.

# నవరత్నాలు ప్రజలకు వరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలన, సుదీర్ఘ పాదయాత్రలు ఇచ్చిన ఇచ్చిన హామీలు 100% నెరవేర్చిన ఘనత, అర్హులకు సంక్షేమ పథకాలు తూర్పు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, సంక్షేమపథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని పార్లమెంట్ సభ్యులు, వైసీపీ,తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ మేరకు 54వరోజు గురువారం హెచ్‌బీ కాలనీ, చాకలి గెడ్డ ప్రాంతాల్లో వార్డ్ కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు గారితో పాదయాత్ర నిర్వహించారు.

ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 54రోజుల నుండి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని,ఈరోజు ప్రతి గడపగడపకు వెళ్లిపాదయాత్రగా వెళ్లిన మరల ఏపీ ముఖ్యమంత్రిగా సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గములో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు. విశాఖ పార్లమెంటరీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని, ఏపీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటరీ అభ్యర్థినిగా గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు.

కార్యక్రమంలో 16వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి లక్ష్మి అప్పారావు, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్ లో వెలమ కులస్తులకు 5 పార్లమెంటు స్థానాలు, 24 అసెంబ్లీ స్థానాల కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ రెడ్డి దామోదర రావు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ ఆధ్వర్యంలోవి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ రెడ్డి దామోదర్రావు, మాట్లాడుతూ రాష్ట్రంలో వెలమ కులస్తుల 35 లక్షల జనాభా ఉన్నామని, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నము,తెలిసినా, కావున వై సి పి, తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ ,అధ్యక్షుల ను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గురువారం సాయంత్రం ఐదు గంటలకు వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వి .ఎం.ఆర్.డి. ఏరేనా హాల్లో రాష్ట్ర వెలమ కుల సంక్షేమ సంఘాల ప్రతినిధుల తో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ సార్వత్ర ఎన్నికల్లో జనాబా దామాషా ప్రకారంగా సీట్లు కేటాయించాలని వెలమ రాజకీయ హక్కులపరిరక్షణ వేదిక హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న వెలమలకు ఐదు పార్లమెంటు స్థానాలు అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 8 అసెంబ్లీ స్థానాలు అనగా ఉత్తర ,దక్షిణ, గాజువాక, భీమునిపట్నం పెందుర్తి, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలు విజయనగరం జిల్లాలో ఎస్ కోట, గజపతినగరం, బొబ్బిలి నియోజవర్గములు ,శ్రీకాకుళం జిల్లాలో , శ్రీకాకుళం, టెక్కలి, నరసన్నపేట నియోజవర్గాలను వెలమ సామాజిక వర్గానికి కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఈస్ట్ , వెస్ట్ ,గోదావరి,కృష్ణ,నెల్లూరు జిల్లాలో తుని, పత్తిపాడు, రాజమండ్రి,అనపర్తి, ఏలూరు , ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, నూజివీడు, గన్నవరం, వెంకటగిరి నియోజకవర్గాలు వెలమలకు కేటాయించాలని కోరుతున్నాము..విజయనగరం జిల్లాను విభజించాక ఏర్పడిన పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, సాలూరు, కురుపాం , పాలకొండ రిజర్వ్ అయ్యాయని ఈ నాలుగు నియోజకవర్గాల్లో 60 శాతం వెలమ జనాభా ఉందని, అందువల్ల ఆయా నియోజకవర్గాలలో జరిగిన నష్టానికి ఎమ్మెల్సీ, రాజ్యసభ, జిల్లా పరిషత్ చైర్మన్, డి సి సి బి వంటి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని రాజకీయ పార్టీల అధినాయకులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వెలమ సామాజ వర్గాన్నికి ప్రాధాన్యత ఇవ్వని ఎడల రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. వెలమ పెద్దలు రాష్ట్ర బార్ కౌన్సిల్ సీనియర్ నెంబర్ సిరిపురపు కృష్ణమోహన్, డాక్టర్ బొకం దేముడు, జాగారపు రాము నాయుడు, వెన్నెల సూర్యనారాయణ,, సిరికి పోతురాజు, జాగరపు బుచ్చు రాజు, పోటిపిరెడ్డి సన్యాసిరావు, తదితర వెలమ రాజకీయ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ లో మీడియా బాధ్యత కీలకం



**విజయనగరం:** ఎన్నికల నిర్వహణ లో ఎన్నికల సిబ్బంది, అధికారులతో సమానంగా మీడియా కు బాధ్యత ఉంటుందని, వచ్చే ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం లో సహకరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల నిర్వహణ పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరగడానికి తీసుకున్న ఏర్పాట్ల పై వివరించారు. ఎన్నికలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి పాత్రికేయులు వాస్తవమైన సమాచారం తో కూడిన రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం మతం, కులం, జాతి, వర్గం లేదా భాష ఆధారంగా ప్రజల మధ్య విద్వేషాన్ని పెంచే వార్తలను రిపోర్టింగ్ చేయకూడదని స్పష్టం చేసారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ జారీ చేసే సూచనలను రిపోర్టింగ్ చేయడం ద్వారా ప్రజలకు, పోటీలో ఉండే అభ్యర్థులకు అవగాహన కలిగించాలని అన్నారు. ముఖ్యంగా చెల్లింపు వార్తలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ అభ్యర్థి కోసం రాసారో ఆ అభ్యర్థి వ్యయం లో చెల్లింపు వార్త విలువ జమ అవుతుందని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఉల్లంఘనల పై వార్తలు రాసి అభ్యర్థులకు, ప్రజలకు అవగాహన కలిగించడానికి మీడియా కృషి చేయాలన్నారు.

**ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు** : జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కువ మంది ఓటర్లు ఉన్న చోట ఓటర్ల కోసం క్యూ నిర్వహణ, షెడ్స్ ఏర్పాటు, తాగు నీటి వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. వికలాంగులకు, వృద్ధులకు, పోలింగ్ స్టేషన్ కు రాలేని వారి కోసం ప్రత్యేక రవాణా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**పోస్టల్ బాలట్** : పోస్టల్ బాలట్ ను సర్వీస్ ఓటర్ల కు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు, 85 ఏళ్ళు దాటిన వారికీ, కోవిడ్ బారిన పడి ఎఫెక్ట్ అయిన వారికీ, అత్యవసర సర్వీసులలో ఉన్న వారికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అయితే ఓటర్లు అందుకు తగ్గ ప్రూఫ్ లను సబ్మిట్ చేయవలసి ఉంటుందన్నారు.

**ఓటర్స్ హెల్ప్ లైన్ యాప్** : ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు , ఫిర్యాదులకు, ఎన్నికల ఫలితాల కోసం, అభ్యర్థుల సమాచారం తెలుసుకొనుటకు, ఎన్నికలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను ఎన్నికల కమిషన్ రూపొందించినట్లు తెలిపారు.

**సిటిజెన్ విజిల్ యాప్** : ఈ యాప్ ఎన్నికల కోడ్ వచ్చిన దగ్గరనుండి పని చేస్తుందని, దీని ద్వారా మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఉల్లంఘన పై లైవ్ ఫోటోలు, వీడియో లు పెట్టి ఫిర్యాదు చేయవచ్చుని, పాత వీడియో లు, రికార్డు లను అనుమతించారని తెలిపారు.

ఎన్నికల ఫిర్యాదుల కోసం 1950 కాల్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాల్ చేసి ఎన్నికల సమాచారాన్ని, ఓటరు సమాచారాన్ని తెలుసుకోవచ్చునని అన్నారు.

**పాత్రికేయుల ఇళ్ళ స్థలాల పై దృష్టి** : పాత్రికేయులకు ప్రభుత్వం ప్రకటించిన ఇళ్ళ స్థలాల పై కోడ్ వచ్చే లోపలే పరిష్కరించాలని పాత్రికేయులు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉన్నదీ గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే సంయుక్త కలెక్టర్ వారికీ పాత్రికేయులకు అవసరమగు స్థలాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశం లో మెప్మా పి.డి. సుధాకర రావు ఎన్నికల ప్రక్రియ పై పవర్ పాయింట్ ద్వారా వివరించారు. డి.ఆర్.ఓ ఎస్.డి అనిత, డి.ఐ.పి.ఆర్.ఓ డి.రమేష్, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ ప్రభాకర రావు, పాత్రికేయులు పాల్గొన్నారు..

# ప్రఖ్యాత చిత్రకారుడు దామెర్ల రామారావు జయంతి



చిత్రకళా రంగంలో ఆంధ్రుల ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దామెర్ల రామారావు 1897 మార్చి 8 న రాజమండ్రిలో జన్మించారు. పదేళ్ల వయసులోనే ఎన్నో అద్భుత చిత్రాలు గీశారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఆస్వాల్ జెన్నింగ్స్ కోట్లీ వీరి చిత్రకళ ను మెచ్చి బొంబాయిలోని ఆర్ట్స్ కాలేజ్ లో చేరేలా ప్రోత్సహించారు. ఈయన అజంతా , ఎల్లోరా, ఎలిఫెంటా గుహలు సందర్శనానికి వెళ్ళేటప్పుడు రామారావు ని తీసుకు వెళ్లి అన్నీ చూపించారు.1915 లో రాజమండ్రిలో రామారావు తన మిత్రులతో కలిసి ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ని స్థాపించారు. 1922 లో కలకత్తా లో జరిగిన చిత్రకళా ప్రదర్శనలో వీరి ' ఋష్య శృంగా భంగం ' చిత్రానికి ప్రథమ బహుమతిగా వైస్రాయ్ ఆఫ్ ఇండియా పతకం వచ్చింది. ఆ వైస్రాయ్ రామారావు ను స్వయంగా కలిసి వారి చిత్రాలను కొనుగోలు చేశారు. అమెరికాలో టొరెంటో నగరానికి వెళ్లి ' సిద్ధార్థ రాగోదాయం' అనే చిత్రానికి అంతర్జాతీయ బహుమతి ని అందుకున్నారు. వీరి గొల్లపడుచు , గోదావరి లోయ , ద్రోణుడు , కైకేయి , పేరంటం , కార్తీక పౌర్ణమి వంటి చిత్రాలు దేశవిదేశాలలో కళా ప్రియుల మనస్సులను దోచుకున్నారు. వీరు దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి 28 ఏళ్ళ వయస్సు కే మశూచి వ్యాధికి గురై అర్ధాంతరంగా 1925 ఫిబ్రవరి 6 న కన్నుమూశారు.

డా.జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

# వ్యవసాయ రంగం , పరిశ్రమల రంగాన్ని కాపాడలేని కేంద్రం ఇంకేమి చేస్తుంది?



భారత దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించటానికి, రైతుల ఆత్మహత్యలు నివారించటానికి, వ్యవసాయం గిట్టుబాటై దేశాని వెన్నెముఖ అంటున్న రైతు తన కుటుంబంతో ఆత్మగౌరవంగా జీవించేందుకు పంటలకు సమగ్ర పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి చట్టబద్ధ కనీస మద్దతుగా ధరను నిర్ణయించడం వలసిన ఆవశ్యకత ఉందని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారత సస్య విప్లవ పితామహుడు ఇటీవలే దివంగతులైన ప్రొ. ఎం ఎస్ స్వామినాధన్ రైతు కమిషన్ సిఫార్స్ సహేతుకమైనదని రైతులుకోరుతున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారములోకి వస్తే ఈ సిఫార్సును అమలు చేస్తామని 2014 ఎన్నికల్లో అనేక ఎన్నికల సభల్లో రైతులకు హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీరా అధికారంలోకి వచ్చాక ఈ సిఫార్సుని అమలు చెయ్యటం సాధ్యం కాదని సర్వోన్నత న్యాయస్థానం కి సమర్పించిన అఫిడవిట్ ద్వారా రైతులకు తీవ్ర అన్యాయం చేసారని 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా మరియు కేంద్ర కార్మిక ప్రజాసంఘాల సమన్వయ సమితి ఆరోపించటం పట్ల రైతుల్లో, కార్మికుల్లో బీజేపీ పై అసంతృప్తి పెల్లుబుకుతోందని చెప్పాలి.

అంతేకాక భారత రైతాంగాన్ని, వినియోగదారులను దారుణంగా దోచుకునేందుకు వీలుకలిగేలా ఒకటి రెండు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మూడు నల్ల వ్యసాయ చట్టాలను పాస్ చేయటం జరిగింది. అయితే ఈ నల్ల చట్టాలను రద్దు చెయ్యాలంటూ భారత రైతాంగం 13 నెలలపాటు చేసిన చారిత్రత్మాకమైన, సుదీర్ఘ ఉద్యమం అపూర్వం. ఈ దీర్ఘకాల ఉద్యమంలో 720 మంది రైతులు అమరులయ్యారని గణాంకాలు తెలుపుతున్నాయి . చివరికి కేంద్రం దిగిరాక తప్పని సరై, రైతు సంఘాలతో చర్చించి రైతుల సానుకూల నిర్ణయాలు నిర్ణయాలు తీసుకుంటామని వారితో చర్చలు జరిపిన ప్రధాని నేతృత్వంలోని కమిటీ హామీ ఇవ్వటం



కూడా జరిగింది.రైతులతో చర్చించాకే పార్లమెంట్ లో వ్యసాయానికి అవసరమైన ఎలక్ట్రిసిటీ బిల్ ప్రవేశం పెడతామని హామీ కూడా ఇవ్వటం జరిగింది. అయితే చివరకు రైతు సంఘాలతో అసలు చర్చించకుండా పార్లమెంట్ లో బిల్ ప్రవేశపెట్టిన ప్రీపెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లు అమర్చే ప్రక్రియ వేగంగా అమలుచేస్తూ రైతులపై పెనుభారం మోపటం దారుణం అని దేశంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎనిమిదివ పే కమిషన్ జరిపిన 77వ నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం వ్యవసాయ కుటుంబం సగటు ఆదాయం నెలకు కనీస అవసరాలకు గాను గౌరవప్రదంగా జీవనం చేసేందుకు కనీసం 26 వేలు వుండాలని ఎనిమిదివ పేకమిషన్ నిర్ణయించటం గమనించాలి.అయితే 5 ఎకరాలకు పైన వున్న వారికే 4900 ఆదాయం మాత్రమే నెలవారీ సగటున వస్తున్నాయని ప్రభుత్వ అంచనాలు తెలుపుతున్నాయి. ఈ స్వల్ప అరకొర మొత్తంలోనుండే కుటుంబ ఖర్చులు, విద్య, వైద్య అవసరాలకు ఖర్చు చెయ్యాల్సి వుంది. ఫలితంగా కొట్లాది మంది రైతులు అప్పుల వూబిలోకి నెట్టి వేయబడుతున్నారు. కనుక వారిని ఆదుకుని రైతు దేశానికి వెన్నుముఖ అనే మాటనుండి ఆ వెన్నెముఖ విరగక ముందే ఎం ఎస్ పి నిర్ణయం జరిగినప్పుడే రైతు వ్యవసాయం చేసి దేశానికి వెన్నెముఖ గా గుర్తించే వీలుంటుంది.

కుటుంబాన్ని పోషించటంతో పాటు కుటుంబాన్ని కూడా గౌరవ ప్రధంగా జీవనం చెయ్యకలిగే వీలు కలుగుతుంది.

అన్యాయంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిసిటీ బిల్ 2020 ను ఉపసంహరించి దేశంలో వున్న 24 కోట్ల వ్యవసాయం విద్యుత్ మీటర్లు తొలగించి వాటి స్థానంలో 25 కోట్ల ప్రీ పెయిడ్ స్మార్ట్ ఎలక్ట్రికల్ మీటర్లు బిగించాలని నిర్ణయం తీసుకున్న కేంద్రం పార్లమెంట్ లో బిల్ పాస్ కాకున్నా అడ్మినిస్ట్రేటివ్ ఉత్తర్వుల ద్వారా ఇప్పటికి షుమారు 80 లక్షల పైగా మీటర్లు బిగించినట్లు తెలియవస్తోంది. ఈ మొత్తం 25 కోట్ల మీటర్లను 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి బిగించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం రైతుల్లో కలవరం కలిగిస్తోందని వారు వాపోతున్నారు. అయితే ఈ నిర్ణయాన్ని కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల తో సహా అనేకరాష్ట్రాల్లోని రైతుల నుండి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

ఇంకా అనేక అస్తవ్యవస్థ సమస్యలతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభం ఎదురుకుంటూనే వుంది.రైతులు అప్పులభారం లో మరింత కూరుకు పోతున్నారని కర్షక, కార్మిక, ప్రజాసంఘాల సమన్వయ సమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది.

పోతే కేంద్ర కార్మిక రంగం గురించి వివరించాలంటే, లాభాలతో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించేందుకు కేంద్ర నిర్ణయాలు, చర్యలు దారుణంగా వున్నాయని సమితి పేర్కొనతోంది . దేశంలో ప్రస్తుతం 283 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వుండగా వీటిలో 177 సంస్థలు సాలీనా లక్షా 89 కోట్లు లాభాలు గడిస్తున్నాయి. ఇంకా మరో 76 సంస్థలకు వచ్చిన నష్టం కేవలం 31 వేల కోట్లు.అయితే కేంద్రానికి ఏటా వీటినుండి 5 లక్షలు పన్నులుగా ఆదాయము సమకూరుతోంది.ఈ పరిశ్రమలకు మొత్తం 9 లక్షల 56 వేల 454 ఎకరాల విస్తీర్ణంలో విలువైన భూములున్నాయి. మొత్తం ఉద్యోగుల సంఖ్య 8లక్షల 61 వేల 300మంది ఉన్నారు.

గతంలో జి వి రామకృష్ణన్ నాయకత్వంలోని డిజిన్వెస్ట్మెంట్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థల్లో 50 శాతం కంటే ఎక్కువ ఈక్విటీ తో సహా మేనేజ్మెంట్ ని ప్రైవేట్ సంస్థలకు బదలాయించే సమయంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల భూములు, భవనములతో సహా మార్కెట్ వాల్యూ కి తగ్గకుండా అమ్మాలని సిఫార్సు చెయ్యటం జరిగింది. అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఆ సిఫార్సు పట్టించుకోకుండా 'స్ట్రాటజిక్ సేల్ 'పేరుపెట్టి తమకు అనుకూలురైన ఒకరిద్దరు కార్పొరేట్లకు కారు చౌకగా ప్రభుత్వ అస్తులు కట్టబెట్టటం అన్యాయము అంటూ కేంద్ర ప్రభుత్వ కర్షక కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకస్తున్న సమన్వయ సమితిలోనున్న సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేయటం గమనార్హం.

ఇక ముఖ్యంగా 32 మంది తెలుగు బిడ్డల బలిదానంతో పాటు అనేక మంది మహామహులైన నేతల రాజీనామాలతో పాటు లక్షలాది విద్యార్థులు, ప్రజాసంఘాల సంయుక్త మహోద్యం తో చేసిన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో వీరోచిత త్యాగములతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని చౌకగా కార్పొరేట్ పరం చెయ్యాలనే కేంద్ర ప్రభుత్వ చర్యను యావత్ సమితి తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ముక్త కంఠంతో వ్యతిరేకస్తున్నారు. నాణ్యమైన స్టీల్ తయారీతో నమ్మకాన్ని పెంచుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కి అవసరమైన బొగ్గు, ఐరన్ ఓర్ గనులను కేటాయిస్తే ఈ ఫ్యాక్టరీ బ్రహ్మాండమైన లాబాలు గడిస్తుందని సమితి వాదిస్తోంది. 23 వేల ఎకరాల్లో విస్తరించిన ఈ స్టీల్ ఫ్యాక్టరీ విలువ మార్కెట్ ప్రకారం 2 లక్షలు కోట్లు ఉంటే దాన్ని కేవలం 24,565 కోట్లు గా చూపబడుతు కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నానికి నిరసనగా విశాఖలో దీర్ఘ కాలంగా ఉద్యమం జరుగుతోంది. కానీ కేంద్రప్రభుత్వం మాత్రం

"ఈ స్టీల్ ఫ్యాక్టరీ అమ్మేది -అమ్మేదే లేదంటే మూసేస్తాం " అని కేంద్రం అంటుంటే - అమ్మితే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్రప్రజలు ఒక వైపు, కార్మిక కర్షక ప్రజాసంఘాల సమన్వయ సమితి మరోవైపు సంవత్సరం పైనుండి నిర్విధికంగా వ్యతిరేకిస్తోంది.

ఇవే కాకుండా ఎన్నో విషయాల్లో కేంద్రం ప్రజా వ్యతిరేక,ముఖ్యంగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అమలు చేసి కార్పొరేట్లకు కారు చౌకగా అప్పగించాలని చూస్తోందని వారి వాదన.

ఈ వైఖరిని వ్యతిరేకస్తూ గత నవంబర్ 27-28 తేదీల్లో విజయవాడ లో "కర్షక, కార్మిక, ప్రజా సంఘాల సమన్వయ సమితి" ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేసిన నినాదాలు, నిరసనలతో దిక్కులు పిక్కటిల్లాయని చెప్పాలి. ఇంకా దేశంలో వ్యసాయం,పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వం పరిరక్షకుండా ఇంకేమి చేస్తుందని ప్రశ్నిస్తున్నారు. కనుక వెంటనే అన్ని వ్యవసాయ, కార్మికరంగాలకు నష్టం, కష్టం కలగముందే తగిన నిర్ణయం తీసుకుని కాపాడాలని రైతులు, కార్మికులు కేంద్రప్రభుత్వాన్ని కోరటం సమంజసమే!



చలాది పూర్ణచంద్ర రావు
సీనియర్ జర్నలిస్ట్.
9491545699

**ప్రేమ ఎంత మధురం ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం, ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో!**



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ తో తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు తాజాగా పిఠాపురం వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగిన కార్యక్రమం ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం, మార్చి 10 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో!

జీ తెలుగు ఇటీవల పిఠాపురలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. ప్రముఖ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఈ రెండు సీరియల్స్ తమ నటనతో అలరిస్తున్న బాలనటుల ప్రదర్శనలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకున్నాయి. అంతేకాదు, సరిగమప గాయనీగాయకుల ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది.

# మహాశివరాత్రి వ్రత కథ

ప్రతిరోజు రాత్రి శివుని పదకొండు సార్లు తలచుకొని నిద్రపోపాలని అలా శివుని తలస్తూ రాత్రులు నిద్రపోవడం వలన ప్రతి రాత్రి శివరాత్రి అని అంటారు. త్రయోదశి తిథి శివునికి సంబంధించిన తిథి అని అందువలన పరమ శివుని తిథి అని అంటారు. నెలకు రెండు సార్లు త్రయోదశి తిథి వస్తుంది. శుక్ల పక్షంలో ఒక త్రయోదశి, కృష్ణ పక్షంలో ఒక త్రయోదశి వస్తుంది. కృష్ణపక్షంలో వచ్చే త్రయోదశి తిథితో కూడిన చతుర్దశి తిథిని కృష్ణ పక్ష శివరాత్రి లేక మాస శివరాత్రి అంటారు. మాస శివరాత్రి నెలకు ఒకసారి వస్తుంది.

**మహాశివరాత్రి వ్రత కథ.**

ఒకనాడు కైలాసపర్వత శిఖరముపై పార్వతీపరమేశ్వరులు సుఖాసీనులై ఉండగా పార్వతి శివునితో అన్ని వ్రతములలోను ఉత్తమమగు వ్రతమును భక్తి ముక్తి ప్రదాయకమైన దానిని తెలుపమని కోరెను. అప్పుడు శివుడు శివరాత్రి వ్రతమనుదాని విశేషాలను తెలియజేస్తాడు. దీనిని మాఘబహుళ చతుర్దశి నాడు ఆచరించవలెనని, తెలిసికాని, తెలియకగాని ఒక్కమారు చేసినను యముని నుండి తప్పించుకొని ముక్తి పొందుదురని దాని దృష్టాంతముగా ఈ క్రింది కథను వినిపించెను.

ఒకప్పుడు ఒక పర్వతప్రాంతమున హింసావృత్తిగల వ్యాధుడొకడు వుండెను. అతడు ప్రతి ఉదయం అడవికి వేటకు వెళ్ళి సాయంత్రం ఏదేని మృగమును చంపి తెచ్చుచు కుటుంబాన్ని పోషించేవాడు. కానీ ఒకనాటి ఉదయమున బయలుదేవి అడవియంతా తిరిగినా ఒక్క మృగము కూడా దొరకలేదు. చీకటిపడుతున్నా ఉత్తచేతులతో ఇంటికి వెళ్ళడానికి మనస్కరించక వెనుతిరిగెను. దారిలో అతనికొక తటాకము కనిపించెను. ఏవైనా మృగాలు నీరు త్రాగుట కోసం అచ్చటికి తప్పకుండా వస్తాయని వేచియుండి వాటిని చంపవచ్చునని ఆలోచించి దగ్గరనున్న ఒక చెట్టెక్కి తన చూపులకు అడ్డముగా నున్న ఆకులను, కాయలను విరిచి క్రింద పడవేయసాగెను. చలికి "శివ శివ" యని వణుకుచూ విల్లు ఎక్కిపెట్టి మృగాల కోసం వేచియుండెను.

మొదటిజామున ఒక పెంటిలేడి నీరు త్రాగుటకు అక్కడికి వచ్చెను. వ్యాధుడు దానిపై బాణము విడువబోగా లేడి భయపడక "వ్యాధుడా! నన్ను చంపకుము" అని మనుష్యవాక్కులతో ప్రార్థించెను. వ్యాధుడు ఆశ్చర్యపడి మనుష్యులవలె మాట్లాడు నీ సంగతి తెలుపుమని కోరెను. దానికి జింక "నేను పూర్వజన్మమున రంభయను అప్సరసను. హిరణ్యాక్షుడను రాక్షసరాజును ప్రేమించి శివుని పూజించుట మరచితిని. దానికి రుద్రుడు కోపించి కామాతురయైన నీవు, నీ ప్రియుడును జింకలుగా పన్నెండేళ్లు గడిపి ఒక వ్యాధుడు బాణముతో చంపనుండగా శాపవిముక్తు లౌదురని సెలవిచ్చెను. నేను గర్భిణిని, అవధ్యను కనుక నన్ను వదలుము. మరొక పెంటిజింక ఇచటికి వచ్చును. అది బాగుగా బలిసినది, కావున దానిని చంపుము. లేనిచో నేను వసతికి వెళ్ళి ప్రసవించి శిశువును బంధువుల కప్పగించి తిరిగివస్తాను" అని అతన్ని వొప్పించి వెళ్ళెను.

రెండవజాము గడిచెను. మరొక పెంటిజింక కనిపించెను. వ్యాధుడు సంతోషించి విల్లెక్కుపెట్టి బాణము విడువబోగా అదిచూచిన జింక భయపడి మానవవాక్కులతో "ఓ వ్యాధుడా, నేను విరహముతో కృశించియున్నాను. నాలో మేదోమాంసములు లేవు. నేను మరణించినా



నీ కుటుంబానికి సరిపోను. ఇక్కడికి అత్యంత స్థూలమైన మగజింక యొకటి రాగలదు. దానిని చంపుము, కానిచో నేనే తిరిగివత్తును" అనెను. వ్యాధుడు దానిని కూడా విడిచిపెట్టెను.

మూడవజాము వచ్చెను. వ్యాధుడు ఆకలితో జింక కోసం వేచియుండెను. అంతలో ఒక మగజింక అక్కడికి వచ్చెను. వింటితో బాణము విడువబోగా ఆ మృగము వ్యాధుని చూచి మొదటి రెండు పెంటి జింకలు తన ప్రియురాలుల్ని తానే చంపెనా అని ప్రశ్నించెను. అందుకు వ్యాధుడు ఆశ్చర్యపడి రెండు పెంటిజింకలు మరలివచ్చుటకు ప్రతిజ్ఞచేసి వెళ్ళినవి, నిన్ను నాకు ఆహారముగా పంపుతాయని చెప్పాయని అన్నాడు. ఆ మాట విని "నేను ఉదయాన్నే మీ ఇంటికి వచ్చెదను నా భార్య ఋతుమతి. ఆమెతో గడిపి బంధుమిత్రుల అనుజ్ఞపొందిమరలివత్తును అని ప్రమాణములు చేసి వెళ్ళెను.

ఇట్లు నాలుగు జాములు గడిచి సూర్యోదయ సమయంలో వ్యాధుడు జింకల కొరకు ఎదురుచూచుచుండెను. కొంతసేపటికి ఆ నాలుగు జింకలును వచ్చి నన్ను మొదట చంపుము, నన్నే మొదట చంపుమని అనుచు వ్యాధుని ఎదుట మోకరిల్లెను. అతడు మృగముల సత్యనిష్ఠకు ఆశ్చర్యపడెను. వానిని చంపుటకు అతని మనసు ఒప్పలేదు. తన హింసావృత్తిపై జుగుప్స కలిగెను. "ఓ మృగములారా ! మీ నివాసములకు వెళ్ళుము. నాకు మాంసము అక్కరలేదు. మృగములను బెదరించుట, బంధించుట, చంపుట పాపము. కుటుంబము కొరకు ఇక నేనా పాపము చేయను. ధర్మములకు దయ మూలము. దయయు సత్యఫలము. నీవు నాకు గురువు, ఉపదేష్టవు. కుటుంబ సమేతముగా నీవు వెళ్ళుము. నేనిక సత్యధర్మము నాశ్రయించి అస్త్రములను వదలిపెట్టుదును." అని చెప్పి ధనుర్బాణములను పారవేసి మృగములకు ప్రదక్షిణ మాచరించి నమస్కరించెను.

అంతలో ఆకాశమున దేవదుందుభులు మ్రోగెను. పుష్పవృష్టి కురిసెను. దేవదూతలు మనోహరమగు విమానమును తెచ్చి యిట్లనిరి : ఓ మహానుభావా. శివరాత్రి ప్రభావమున నీ పాతకము క్షీణించింది. ఉపవాసము, జాగరమును జరిపితివి, తెలియకయే యామ, యామమునను పూజించితివి, నీవెక్కినది బిల్వవృక్షము. దానిక్రింద స్వయంభూలింగమొకటి గుబురులో మరుగుపడి యున్నది. నీవు తెలియకయే బిల్వపత్రముల త్రుంచివేసి శివలింగాన్ని పూజించితివి. సశరీరముగా స్వర్గమునకు వెళ్ళుము. మృగరాజా! నీవు సకుటుంబముగా నక్షత్రపదము పొందుము."

ఈ కథ వినిపించిన పిదప పరమేశ్వరుడు పార్వతితో నిట్లనెను: దేవీ! ఆ మృగకుటుంబమే ఆకాశమున కనిపించు మృగశిర నక్షత్రము. మూడు నక్షత్రములలో ముందున్న రెండూ జింకపిల్లలు, వెనుకనున్న మూడవది మృగి. ఈ మూడింటిని మృగశీర్ష మందురు. వాని వెనుక నుండు నక్షత్రములలో ఉజ్జ్వలమైనది లుబ్ధక నక్షత్రము.



# మహిళా దినోత్సవం

ప్రారంభంలో మహిళా దినోత్సవం వేరు వేరు తేదీలలో ఆచరించబడింది. చికాగోలో 1908 మే 3, న్యూయార్కో 1909 ఫిబ్రవరి 28న జరిగాయి. 1910 ఫిబ్రవరి రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్ లో జరిగింది. అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులై, జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్థించారు. 17 దేశాలనుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి సరియైన వ్యూహమని అంగీకరించారు. తదుపరి సంవత్సరం 1911 మార్చి 19న పదిలక్షలమంది పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో 1911 మార్చి 19 న మహిళా దినోత్సవం ఆచరించారు. ఆస్ట్రో-హంగేరియన్ రాజ్యంలో300 పైగా ప్రదర్శనలు జరిగినవి. వియన్నాలో రింగ్ స్ట్రాసెలో ప్రదర్శన చేశారు. మహిళలు ఓటుహక్కు, ప్రభుత్వ పదవుల హక్కు అడిగారు. ఉపాధిలో లింగ విచక్షణ పద్ధతులను ప్రతిఘటించారు. అమెరికాలో ఫిబ్రవరి చివరి ఆదివారం నాడు మహిళా దినోత్సవం జరుపుకుంటూనే ఉన్నారు.

1913 లో రష్యలో మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. (అప్పటికి రష్యాలో జూలియన్ కాలెండర్ అమలులో ఉంది.)

1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగినా అవేవీ మార్చి 8న జరగలేదు. అయితే 1914 నుండి ఆ రోజుని మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. ఆ రోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించివుండవచ్చు కానీ, అప్పటినుండే అన్నీ దేశాల్లోనూ మార్చి 8 నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. 1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. అయితే,1918 గానీ వారికి ఓటు హక్కు రాలేదు.

1917లో ఫిబ్రవరి విప్లవం ఆ నెల చివరి ఆదివారం సెయింట్ పీటర్స్ బర్గ్లో మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మొదలయ్యింది. ( గ్రెగేరియన్ కాలెండరు ప్రకారం ఆ తారీఖు మార్చి 8). ఆ రోజు సెయింట్ పీటర్ బర్గ్ మహిళలందరూ మొదటి ప్రపంచ యుద్ధం, రష్యాలోని ఆహార కొరత ముగిసిపోవాలని నినదించారు. దీన్నే 'బ్రెడ్డు, శాంతి' డిమాండుగా వ్యవహరించారు. లియోన్ ట్రోస్కీ ప్రకారం, 'ఆ రోజే ఒక విప్లవానికి పునాదులు పడతాయని ఎవరూ ఊహించలేదు. వస్త్ర పరిశ్రమల్లోని మహిళా శ్రామికులందరూ పై అధికారుల హెచ్చరికల్ని ఖాతరు చేయకుండా విధులు బహిష్కరించి వీధుల్లో పడ్డారు. అవే విప్లవానికి తొలి అడుగులు".



అక్టోబర్ విప్లవం తరువాత సోవియట్ యూనియన్లో ఆ రోజుని అధికారిక సెలవు దినంలా ప్రకటించడానికి బోల్షెవిక్ అలెగ్జాండర్ కొలెన్టైల్ లు, వ్లాదిమిర్ లెనిన్ని ఒప్పించడంలో కృతకృత్యులయ్యారు. కానీ, 1965 వరకూ అది అమల్లోకి రాలేదు. అదే సంవత్సరం సోవియట్ మహిళలు అప్పటి వరకు చూపిన సాధికారత స్మారకార్థం, మార్చి 8న యుయస్సార్ ప్రభుత్వం ఆ దినాన్ని అధికారక సెలవు దినంగా ప్రకటించింది.1917 సోవియట్ విప్లవం తరువాత



రష్యా కూడా దీనిని ప్రకటిచింది. చాలా మటుకు కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాల్లో దీన్ని పాటించేవారు. 1922 నుంచి చైనావారు, 1936 నుంచి స్పానిష్ వారు దీనిని అధికారికంగా ప్రకటించుకున్నారు. 1949 అక్టోబర్ 1 లో చైనా పీపుల్స్ రిపబ్లిక్ ఏర్పడినది. వారి రాష్ట్రీయ మండలి డిసెంబరు 23న, మార్చి ఎనిమిదిని అధికారిక దినంగా ఉత్తర్వులిస్తూ, చైనా మహిళలకి ఆ రోజు సగం సెలవు ప్రకటించింది.

అప్రాచ్య దేశాల్లో, 1977 తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం బహుళ ప్రాముఖ్యత సంతరించుకుంది. అప్పుడు మార్చి 8ని మహిళా హక్కులు, ప్రపంచ శాంతి దినంగా ప్రకటించాలని యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ పిలుపునిచ్చింది.

1980 దశకంలో రినీ కోట్ అనే చరిత్రకారిణి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆవిర్భావం గురించి పరిశోధించింది.

**భారతదేశంలో మహిళా హక్కుల పోరాటం:** భారతదేశంలో తొలిగా అహ్మదాబాద్ లో అనసూయా సారాభాయ్ టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్ అనే పేరుతో కార్మికసంఘం ప్రారంభించింది. భారత కార్మికోద్యమంలో కార్మిక స్త్రీలను సంఘటితం చేసిన మహిళా నేతలలో సుశీలా గోపాలన్, విమలారణదివే, కెప్టెన్ లక్ష్మిసెహగల్, అహల్యారంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ప్రముఖులు. ఈ పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం తరువాత కార్మికుల బ్రతుకులు మెరుగయ్యాయి. కార్మికుల పని పరిస్థితులు, వేతనాలు, మహిళా కార్మికుల గురించి చట్టాలను చేయబడినవి. 1991లో ప్రారంభమైన సరళీకరణ విధానాల ప్రభావంవలన ప్రైవేటు రంగం బలపడడంతో మహిళా కార్మికుల చట్టాల అమలు కుంటుబడుతున్నది. దీనికి వ్యతిరేకంగా పోరాటాలలో మహిళలు పాల్గొనడం, నేతృత్వం వహించడం మెరుగుపడవలసివుంది.

**యు.యెస్.ఎలో అధికారిక గుర్తింపు:** మానవహక్కుల ఉద్యమకారిణి, నటి బేతా పొజ్నియక్ మహిళా దినోత్సవంగా అధికారిక గుర్తింపును, ప్రభుత్వ సెలవుదినాన్ని సాధించేందుకు లాస్ ఏంజిల్స్ నగరానికి మేయరు, కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్, యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి కృషిచేశారు. 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గుర్తించేలా బిల్లును రూపొందించడం ద్వారా సాకారం చేశారు.

**మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దినం**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 2022 మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగులకు తెలంగాణ సర్కారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది.కేంద్ర సాంస్కృతిక శాఖ మహిళలకు భారత పురావస్తు విభాగం పరిధిలో ఉండే అన్ని ప్రాచీన కట్టడాలను ఈ రోజున ఉచితంగా సందర్శించే అవకాశాన్ని కల్పిస్తోంది.

**తొలి మహిళలుగా సత్తా** : ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు.



మహిళలెదుర్కొంటున్న సవాళ్లు, ఇబ్బందులపై చర్చించి, మహిళా హక్కులు, సమానత్వం తదితర అంశాలపై అవగాహన కల్పించడమే ఈ మహిళా దినోత్సవ ఉద్దేశం. ఈ సందర్భంగా మహిళల త్యాగాల్ని స్మరించు కుంటూ, వారి విజయాలను గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతారు.

స్త్రీ పురుష వివక్ష లేని సమసమాజమే ప్రపంచ మహిళల ఆకాంక్ష. ఈ లక్ష్యాన్ని ఏర్పరచుకుని శతాబ్దానికి పైగా దాటిపోయినా లింగ సమానత్వం, మహిళా సాధికారకత విషయంలో సాధించింది (కొంత పురోగతి ఉన్నప్పటికీ) అంతంత మాత్రమే. కానీ మనలోని ఆశల్ని రగుల్కొల్పి, పురుషులతో సమానంగా ముందుకు సాగేలా ఆత్మస్థయిర్యాన్ని నింపుతున్న ధీర వనితలు చాలా మందే ఉన్నారు. తమ రంగాలలో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. సంబంధిత రంగాలలో భావితరానికి మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి గొప్ప భారతీయ మహిళల్ని గురించి తెలుసుకుందాం.



**కల్పనా చావ్లా:** అంతరిక్షంలోకి ప్రవేశించిన తొలి భారతీయ సంతతి మహిళగా కల్పనా చావ్లా దేశానికే గర్వకారణం. 1997లో, ఆమె మిషన్ స్పెషలిస్టుగా రోబోటిక్ ఆర్మ్‌కి ప్రైమరీ ఆపరేటర్‌గా పని చేస్తూ, స్పేస్ షటిల్ కొలంబియాలో ప్రయాణాన్ని ప్రారంభించారు. దురదృష్టవశాత్తూ 2003లో జరిగిన అంతరిక్ష ప్రమాదంలో కన్నుమూయడం అత్యంత విషాదం.

షీలా దావ్రే తొలి భారత మహిళా ఆటో-రిక్షా డ్రైవర్ కావాలనే ఆశయంతో పూణే పయమైన ధీరవనిత దావ్రే. చిన్నప్పటినుంచి కార్లు నడపడం అంటే పిచ్చి. పురుషుల ఆధిపత్యం కొనసాగే ఈ రంగంలో, మహిళా డ్రైవర్లు లేని సమయంలో ఆటోనడిపిన సాహసి ఆమె. కష్టపడి పని చేసి సొంత ఆటోను కొనుగోలు చేశారు. ఈమె అద్భుతమైన ప్రయాణం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైంది.

**అరుణిమా సిన్హా:** జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణి. విచిత్రకర పరిస్థితుల్లో, చోరీకి ప్రయత్నించిన దొంగలు ఆమెను రైలునుంచి బయటకు నెట్టివేయడంతో ఎడమ కాలు కోల్పోయింది. ఇక్కడే ఆమె జీవితం మలుపు తిరిగింది. కానీ ఈ విషాదంనుంచి తేరుకుంది.

దృఢ నిశ్చయంతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన విశేష ఘనతను సాధించింది. తొలి జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణిగా,ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి తొలి భారతీయ వికలాంగురాలిగా రికార్డు క్రియేట్ చేసింది. ఈ నేపథ్యంలోనే 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీతో అవార్డు దక్కింది.

**అనందీబాయి గోపాలరావు జోషి:** డాక్టర్ అనందీబాయి జోషి తొలి భారతీయ మహిళా వైద్యురాలు, ఆమె గౌరవార్థం వీనస్ క్రేటర్ "జోషి" అని పేరు పెట్టారు. తొమ్మిదేళ్ల వయసులో తన కంటే ఇరవై ఏళ్లు పెద్దవాడైన గోపాల్‌రావ్ జోషిని వివాహం చేసుకున్నారు. డాక్టర్ చదివాలన్న కోరికకు భర్త సంపూర్ణ మద్దతు లభించడంతో విజయం సాధించి, రికార్డు క్రియేట్ చేశాడు. పద్నాలుగు ఏళ్ళ వయసులో కొడుకుకు జన్మనివ్వడం, ఆ బిడ్డ చనిపోవడం, తన అనారోగ్యం, ఆమెను మెడిసిన్‌లో చేరేలా ప్రేరేపించాయి. పెన్సిల్వేనియాలోని ఉమెన్స్ మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత దేశానికి తిరిగొచ్చి అల్బర్ట్ ఎడ్వర్డ్ హాస్పిటల్‌లో పనిచేశారు.

**సరళా థక్రాల్:** 1914లో జన్మించిన సరళా తుక్రాల్, 1936లో తన 21వ ఏట ఏవియేషన్ పైలట్ లైసెన్స్‌ని పొంది భారతదేశపు తొలి మహిళా పైలట్‌గా అవతరించారు. భారతదేశంలో చీర కట్టుకుని విమానం నడిపిన తొలి మహిళా పైలట్ థక్రాల్. కుటుంబంలో మొత్తం తొమ్మిది మంది పైలట్లు, భర్త ఆమె కరియర్‌కు తొలి ప్రేరణ. ఆమె పైలట్ మాత్రమే కాదు విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్త కూడా, చిత్రకారుడు, కాస్ట్యూమ్ డిజైనర్‌గా ఎన్నో అద్భుతాలు సృష్టించింది. 2008 మార్చి 15న మరణించారు.

**హరితా కౌర్ డియోల్:** 1971లో జన్మించిన హరితా కౌర్ డియోల్, భారత వైమానిక దళంలో ఒంటరిగా ప్రయాణించిన మొదటి మహిళా పైలట్. 1992లో, రక్షణ మంత్రిత్వ శాఖ నిబంధనల్లో మార్పులతో మహిళలను పైలట్‌లుగా చేర్చుకోవడానికి వీలు కల్పించింది. 20వేల మందికి పోటీలో నిలబగా ఎంపికైన 13 మందిలో హరిత ఒకరు. ఆమె కర్ణాటకలోని దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో , యెలహంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లోని ఎయిర్ లిఫ్ట్ ఫోర్సెస్ ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో శిక్షణ పొందింది. సెప్టెంబర్ 2, 1994న, 22 సంవత్సరాల వయస్సులో, ఫ్లైట్ లెఫ్టినెంట్ హరితా కౌర్ డియోల్ అవ్రో HS-748లో ఒంటరిగా ప్రయాణించిన మొదటి మహిళా పైలట్‌గా చరిత్ర సృష్టించింది.

**శాంతి టిగ్గా:** పశ్చిమ బెంగాల్‌లోని జల్పైగురి జిల్లాలో ఆదివాసీ వర్గానికి చెందిన శాంతి టిగ్గా, బాల్య వివాహాల బాధితురాలు.ఇద్దరు పిల్లల వితంతువు తల్లి, భారత సైన్యంలో తొలి మహిళా జవాన్‌గా అవతరించారు ఆర్మీలో చేరి, సైన్య దుస్తులు ధరించాలనేది ఆమె కల. సాయుధ దళాల రిక్రూట్‌మెంట్ శిక్షణా శిబిరంలో ఆమె తన పురుష సహచరులను అధిగమించి, 1.5 కి.మీ పరుగును ఐదు సెకన్ల వేగంతో, 50 మీటర్ల పరుగును 12 సెకన్లలో పూర్తి చేసి పలువురి మన్ననలు పొందారు.

తుపాకీ నిర్వహణలో కూడా నైపుణ్యంతో ఆకట్టుకుంది . ఉత్తమ ట్రైనీ టైటిల్‌ను గెలుచుకుంది. ఆమె అసాధారణ విజయాలకు గానీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ కూడా ఆమెను సత్కరించారు. కానీ దురదృష్టవశత్తూ 2013లో గుర్తుతెలియని వ్యక్తులు ఆమె కిడ్నాప్ చేయడం టిగ్గా జీవితం విషాదకరమైన మలుపు తిరిగింది. ఆమె కళ్లకు గంతలు కట్టి, రైల్వే ట్రాక్‌కు కట్టిపడేశారు. ఆమెను గుర్తించి ఆసుపత్రిలో చేర్చారు. కానీ ఆ తరువాత ఆమె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని చెబుతారు.

**భావనా కాంత్** : భావానా కాంత్ విమానయాన రంగంలో గణనీయమైన పురోగతి సాధించిన గొప్ప భారతీయ మహిళ. డిసెంబర్ 1, 1987న బీహార్‌లోని దర్భంగాలో జన్మించిన ఈమె 2016లో భారత వైమానిక దళంలో తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా అవతరించింది. ఈమె జర్నీ అంత ఈజీగా ఏమీ సాగలేదు. ఫైటర్ పైలట్‌గా మారేందుకు అనేక సవాళ్లను, అడ్డంకులను ఎదుర్కొంది.అయినా లక్ష్యంపై దృష్టి. శిక్షణను పూర్తి చేసి తనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు.

అడ్డంకులను, వివక్షల్ని ఎదుర్కొని, పట్టుదలతో విజయం సాధించిన ఇలాంటి మహిళలు కోకొల్లలు. అడ్డంకుల గోడల్ని బద్దలుకొట్టి విజయపతాకాల్ని ఎగురవేసిన ఈ ధీర వనితలు మహిళా లోక బంగారు భవితకు బాటలు వేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. వారి విజయాలే యావత్ ప్రపంచ మహిళలకు స్ఫూర్తి, ప్రేరణ. దీన్ని అందిపుచ్చుకొని సాగడమే నేటి తరం మహిళల బాధ్యత.

## మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడికి చెందిన కళాశాల భవనాలు కూల్చివేత



దుండిగల్: మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కళాశాలకు చెందిన భవనాలను అధికారులు కూల్చివేశారు. హైదరాబాద్ శివారు దుండిగల్‌లోని చిన్న దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో రాజశేఖర్‌రెడ్డికి చెందిన ఏరోనాటికల్, ఎంఎల్‌ఆర్‌ఐటీఎం కళాశాలలకు సంబంధించిన రెండు శాశ్వత భవనాలు, 6 తాత్కాలిక షెడ్ల కూల్చివేతలు ప్రారంభించారు. మొత్తం 8.24 ఎకరాల చెరువు (ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్) ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు గతంలో గుర్తించారు. ఈ మేరకు వారం క్రితం యాజమాన్యానికి నోటీసులిచ్చారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. దీన్ని అడ్డుకునేందుకు కొంత మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. వారికి అధికారులు సర్దిచెబుతున్నారు.

## ఇంటి పని చేయాలని భార్యను కోరడం క్రూరత్వం కాదు: దిల్లీ హైకోర్టు

దిల్లీ: భార్యను ఇంటి పనులు చేయమని భర్త కోరడం క్రూరత్వం కాదని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. బాధ్యతలను పంచుకోవడమే వైవాహిక బంధమని పేర్కొంది. తల్లిదండ్రులను విడిచి భార్యతో ఉండలేనని ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ దంపతులకు విడాకులు మంజూరు చేసింది. వివరాల్లోకి వెళ్లితే..

ఇంటి పని చేయమని అడగటంతో తన భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఓ వ్యక్తి ఆరోపిస్తూ.. ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను విడిచి వేరు కాపురం పెట్టాలని వేధిస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ కారణాలతో విడాకులు మంజూరు చేయాల్సిందిగా కోరాడు. కేసును పరిశీలించిన న్యాయస్థానం విడాకులు మంజూరుకు నిరాకరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సదరు వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. దానిపై విచారించిన న్యాయస్థానం వివాహితను ఇంటి పనులు చేయమని భర్త కోరడం తప్పు కాదంటూ సమర్థించింది. దంపతులు బాధ్యతలను పంచుకోవడమే వివాహబంధమని గుర్తుచేసింది. స్త్రీ తన కుటుంబానికి చేసే సేవను ఆప్యాయతగా పరిగణించింది. అది సాయంతో సమానం కాదని పేర్కొంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదలి రమ్మని భర్తను కోరడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి బాగోగులను చూసుకోవాల్సిన నైతిక విలువలను కుమారుడు పాటించాల్సిందేనని జస్టిస్ సురేశ్ కుమార్ కైత్ ధర్మాసనం పేర్కొంది.

## భక్తులను ఆకట్టుకున్న ప్రభూజీ ప్రవచనాలు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ సేవా సంఘం, కొణతాల సుబ్రమణ్యం వేదికలో బుధవారం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, రచయిత భక్తి వేదాంత విద్య పీఠం గౌరంగదర్మన్ ప్రభూజీ చే శ్రీకృష్ణ కథామృతం ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభూజీ ని గౌరీ పంచాయతన ఆలయం పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షులు కర్రిసన్యాసినాయుడు కార్యదర్శి బోడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఏసీ కళ్యాణ మండపం కన్వీనర్ ఆళ్ల మా లక్ష్మి నాయుడు, అయ్యప్ప స్వామి ఆలయ కన్వీనర్ మళ్ల సురేష్, గీతా మహిళా మండలి సత్తమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# బ్యాంకుల్లో సిబ్బందే దొంగలు

బ్యాంకులో పని చేస్తున్న సిబ్బంది కొంతమంది చేతివాటం ప్రదర్శించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. వ్యవసనాలకు బానిసలైన కొందరు బంగారం తాకట్టు పేరుతో రూ.కోట్ల రుణాల గోల్‌మాల్‌కు పాల్పడుతున్న సంఘటనలు బాపట్లలో తరచుగా జరుగుతున్నాయి. మూడేళ్ల క్రితం బ్యాంకు ఆఫ్ బరోడాలో ఖాతాదారుల బంగారాన్ని ఉద్యోగి పేర సుమంత్ మాయం చేసి ప్రైవేటు తనఖా సంస్థల్లో రూ.2.50 కోట్లకు తాకట్టు పెట్టి భారీ మోసానికి పాల్పడ్డాడు. తాజాగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్న వెల్లటూరి రాఘవేంద్ర 41 బినామీ ఖాతాల్లో నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి రూ.1.77 కోట్ల రుణాలు స్వాహా చేశాడు. రెండు ఘటనల్లో మోసం జరిగే వరకు బ్యాంకు అధికారులు గుర్తించలేకపోవడం గమనార్హం. బ్యాంకుల్లో అంతర్గతంగా నిర్వహించిన ఆడిటింగ్‌లో అక్రమాలు బయటపడ్డాయి.

**రైతులు, చిరుద్యోగులే బాధితులు**

బ్యాంక్ ఆఫ్ బరోడాలో రైతులు, చిరుద్యోగులు, మధ్యతరగతి కుటుంబాల వారు బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు. బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగి సుమంత్ బ్యాంకులో లాకర్ల తాళాలు తెరిచి బంగారు ఆభరణాలను తీసి బయటకు తరలించాడు. రెండు ప్రైవేటు తనఖా ఆర్థిక సంస్థల్లో వాటిని తాకట్టు పెట్టి రూ.2.50 కోట్ల వరకు రుణాలు తీసుకున్నాడు. జల్సాలకు అలవాటు పడి విపరీతంగా ఖర్చు చేశాడు. బ్యాంకు లాకర్లలో భద్రంగా ఉంచాల్సిన రూ.కోట్ల విలువైన బంగారు ఆభరణాలను బయటకు తరలిస్తున్నా బ్యాంకు మేనేజర్, అధికారులు గుర్తించలేకపోయారు. మరో ఉద్యోగి సహకారంతో సుమంత్ ఘరానా మోసానికి పాల్పడ్డాడు. పై అధికారులు బ్యాంకుకు వచ్చి నిర్వహించిన అంతర్గత ఆడిటింగ్‌లో లాకర్లలో బంగారం మాయమైన విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులు చేసిన ఫిర్యాదుతో నిందితులను బాపట్ల పట్టణ పోలీసులు అరెస్టు చేసి ప్రైవేటు తనఖా సంస్థల వద్ద ఉన్న బంగారు ఆభరణాలను రికవరీ చేసి తిరిగి బ్యాంక్ ఆఫ్ ఆఫ్ బరోడాకు అప్పగించారు.

**రెండు నెలల్లో.. 41 ఖాతాలతో..**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్న వెల్లటూరి రాఘవేంద్ర స్నేహితులతో కలిసి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. స్నేహితులతో కలిసి జల్సాలు చేసుకోవటానికి నగదు కావాల్సి వచ్చింది. నేరప్రవృత్తి కలిగిన స్నేహితులతో కలిసి బ్యాంకు నుంచి రుణాలు స్వాహా చేయటానికి పన్నాగం పన్నాడు. తమ వద్ద బంగారం ఉందని అవసరం కోసం మీ పేరు మీద తాకట్టు పెడుతున్నామని తమకు తెలిసిన వారిని నమ్మించారు. స్నేహితులు, తెలిసిన వారిని బినామీలుగా మార్చి వారి పేరు మీద నకిలీ బంగారం తాకట్టుపెట్టి 41 ఖాతాల ద్వారా రెండు నెలల్లో రూ.1.77 కోట్ల రుణాలను అక్రమంగా తీసుకుని భారీ మోసానికి పాల్పడ్డారు. నకిలీ బంగారాన్ని తనఖా పెట్టిన బ్యాంకులో అప్రైజరుగా ఉన్న రాఘవేంద్ర ఆభరణాలను పరిశీలించి అసలైన బంగారంగా ధ్రువీకరించటంతో బ్యాంకు అధికారులు గుడ్డిగా రుణాలు మంజూరు చేశారు. రుణాల సొమ్మును స్నేహితులతో కలిసి అతడు స్వాహా చేశాడు. అక్రమాలు వెలుగులోకి రావటంతో బినామీలుగా ఉన్నవారు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తమ పేరు మీద అసలైన బంగారం తాకట్టు పెడుతున్నామంటే నమ్మి సంతకాలు చేశామని, నకిలీ బంగారం పెట్టారన్న విషయం తమకు తెలియదని వాపోతున్నారు.

**బ్యాంకు అధికారుల పాత్రపై దర్యాప్తు అవసరం**

రెండు నెలల్లో రూ.కోట్లలో రుణాలు తీసుకుని అక్రమాలకు పాల్పడుతుంటే బ్యాంకు అధికారులకు తెలియకపోవటం నమ్మశక్యంగా లేదని బ్యాంకింగ్ వర్గాలు అంటున్నాయి. బ్యాంకులో కొందరు సిబ్బంది సహకారం లేనిదే ఈ స్థాయిలో భారీ మోసం జరగదని తేల్చి చెబుతున్నారు. రుణాల మోసం బయటపడటంతో బినామీలుగా ఉన్నవారు బయటకు వచ్చారు. పట్టణానికి చెందిన ఓ మాజీ నేత, కొందరు వ్యక్తులు అక్రమాల వెనక ఉన్నారని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఫిర్యాదు చేశారు. రుణాల స్వాహాలో బినామీలుగా ఆరోపిస్తున్న వ్యక్తులతో పాటు బ్యాంకు అధికారులు, సిబ్బంది పాత్రపైనా పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు చేయించాల్సిన అవసరం ఉంది.

## గూగుల్ ఏఐ సీక్రెట్లు దోచి చైనాలో స్టార్టప్..

వాషింగ్టన్: చైనాకు చెందిన ఓ ఉద్యోగి గూగుల్‌లో ఉద్యోగం చేస్తూనే.. తన స్వదేశంలోని కంపెనీతో రహస్యంగా పనిచేశాడు. అంతేనా.. గూగుల్ కృత్రిమ మేధ సాంకేతికతను దొంగలించి.. వాటి సాయంతో చైనాలో ఏకంగా కంపెనీనే ప్రారంభించాడు. చివరకు అతడి నిర్వాకం బయటపడి పోలీసులకు చిక్కాడు.

చైనాకు చెందిన లిన్‌వీ డింగ్‌ను గూగుల్ 2019లో నియమించుకుంది. నాటి నుంచి కాలిఫోర్నియాలోని సంస్థ కార్యాలయంలో పనిచేస్తూ అతడు.. రెండేళ్ల క్రితం నుంచి అక్రమాలు మొదలుపెట్టాడు. కంపెనీకి చెందిన సూపర్‌కంప్యూటింగ్ డేటా సెంటర్లల రహస్యాలను సేకరించాడు. ఆ వివరాలతో ఉన్న వందల కొద్దీ ఫైళ్లను తన వ్యక్తిగత గూగుల్ క్లౌడ్ అకౌంట్‌లో అప్‌లోడ్ చేశాడు.ఈ చోరీలు మొదలుపెట్టిన కొన్ని వారాలకే చైనాలో ఓ స్టార్టప్ టెక్నాలజీ కంపెనీ అతడిని చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా నియమించుకుంది. గూగుల్‌లో పనిచేస్తూనే డింగ్.. చైనా కంపెనీలో ఉన్నత హోదాలో విధులు నిర్వర్తించాడు. ఆ సంస్థ ఇన్వెస్టర్ల సమావేశాలకు హాజరయ్యాడు. అంతేగాక, తన స్వదేశంలో సూపర్‌కంప్యూటింగ్ చిప్‌లతో ఏఐ మోడళ్లకు శిక్షణ ఇచ్చే ఓ స్టార్టప్ సంస్థను కూడా సొంతంగా ప్రారంభించాడు.

దాదాపు రెండేళ్ల పాటు అతడు అమెరికాలో ఉద్యోగం చేస్తూనే చైనా కంపెనీలకు పనిచేశాడు. చివరకు విషయం బయటపడటంతో గతేడాది డిసెంబరులో గూగుల్‌కు రాజీనామా చేశాడు. అనంతరం గూగుల్ అంతర్గత దర్యాప్తు చేపట్టగా.. డింగ్ కంపెనీకి చెందిన కీలక ఏఐ సమాచారాన్ని దొంగలించినట్లు తెలిసింది. దీంతో అతడిపై ఫిర్యాదు చేయగా.. పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. డింగ్‌పై నాలుగు కౌంట్ల నేరాభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో అతడికి ఒక్కో కౌంట్‌కు 10 ఏళ్ల చొప్పున జైలు శిక్షపడే అవకాశముంది.

## రియల్మీ 12 సిరీస్ 5జీ ఆవిష్కరణ వీటి ధర 16,999 నుంచి..



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశపు అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ సర్వీస్ ప్రొవైడర్ రియల్మీ.. రియల్మీ 12 సిరీస్ 5జీ ని లాంచ్ చేసింది. ఇందులో రియల్మీ 12ం 5జీ, రియల్మీ 12 5జీ అనే రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. రియల్మీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది దాని వ్యూహం 'మేక్ ఇట్ రియల్', యువ వినియోగదారులతో ప్రతిధ్వనించే రిఫ్రెష్ బ్రాండ్ గుర్తింపుతో ప్రతిభింభిస్తుంది.

ప్లస్ అనుభవాన్ని ఆఫర్ చేస్తూ మధ్య రేంజ్ ప్రామాణిక స్మార్ట్ఫోన్స్ ని ఆఫర్ చేస్తుంది, realme 12+ 5G అనేది ఒక స్టాండ్ ఔట్ స్మార్ట్ఫోన్. ఇది విభాగం లో మొదట ఉన్న50 MP SONY LYT-600 ముఖ్యమైన కెమెరా తో ఆప్టికల్ ఇమేజ్ స్టేబులైజేషన్, 2 ఇంతల ఇన్ సెన్సార్ జూమ్ ని, మరియు సినిమేటిక్ 2 ఎక్స్ పోర్ట్రైట్ మోడ్ ని , డి ఎస్ ఎల్ ఆర్ లాంటి పోర్ట్రైట్స్ ని ఇది సరైన రీతిలో తీస్తుంది. ఇది 112° అల్ట్రా వైడ్ కెమెరా, 16MP హెచ్ డి సెల్ఫీ కెమెరా ని కలిగి ఉంటుంది.దీనిలో 120Hz అల్ట్రా స్మూత్ ఏమోలెడ్ డిస్ప్లే మరియు 67 డబల్యు సూపర్ వి ఓ ఓ సి ఛార్జింగ్ మరియు ఎక్కువ సమయం వాడుక కోసం 5000mAh ల పెద్ద బ్యాటరీ ని కలిగి ఉంటుంది. 256 MB డైనమిక్ డిస్ప్లే IP54 దూలి మరియు నీటి రెసిస్టెన్స్ ఉన్న సెన్సార్ మరియు తో ఇది విభిన్నమైన ఫీచర్స్ ని కలిగి ఉంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా వినియోగదారుడు చక్కగా వాడుకోవడానికి సులువుగా realme UI 5.0పై నడుస్తోంది. Realme 12+ 5G పయనీర్ గ్రీన్ మరియు నావిగేటర్ బీజ్‌లో అందుబాటులో ఉంది.

# సొమ్ము సర్కారుది సోకు జగన్ ది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజాధనంతో వైసిపి ఎన్నికల శంఖారావం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయడం వారి విధి నిర్వహణకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చేయడం తో పాటు రాజ్యాంగ విలువలు విస్మరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రభుత్వ అధికారుల తీరును ఎండగట్టారు. స్వతంత్రంగా పార్టీ తరపున ఎన్నికల సభలు నిర్వహించుకోలేని జగన్మోహన్ రెడ్డి కేవలం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పేరుతో అధికార దుర్వినియోగం చేస్తూ వాలంటీర్లు సమావేశాలకు రాకపోతే మీ పథకాలు రద్దు అవుతాయని బెదిరింపులతో ఆటోలు ఎక్కిస్తున్నారని. దీనికి అధికారి డిఆర్డిఏ అధికారులు, వెలుగు, సీసీలు , ఏపీఎంలు, విఓఏలు, ఆర్పీలు ప్రతి సంఘము నుండి పదిమంది సభ్యులు హాజరు కావాలని వారి సంతకాలు కూడా తీసుకుంటామని జిల్లా వ్యాప్తంగా ఉన్న 35 వేల స్వయం సహాయక సంఘాల ద్వారా వాయిస్ మెసేజ్ లు పెట్టారని సభకు రాకపోతే ఇబ్బందులు పడవలసి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారని ఒక్కొక్క వాలంటీర్ కు మూడు ఆటో లో తీసుకురావాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారని నాగ జగదీష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇదే తీరును అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని బహిరంగ సభలో పాల్గొనడం సభ మొదలైన వెంటనే వెళ్లి పోవడం ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ ప్రసంగాలు చేసి వచ్చిన మహిళలందరికీ అసహనం పుట్టే విధంగా ప్రసంగాలు చేయడం ప్రతిపక్షాలపై దుర్భాషలాడం, ఒక ముసలాయన, ఆ పెద్దమనిషి, ఈ బిడ్డ ఒంటరివాడు, అందరూ కలిసినన్ను దించడానికి సిద్ధమవుతున్నారని నంగనాచి మాటలు చెప్పి కొన్ని సందర్భాల్లో కన్నీటి పర్యంతం సభలో చూస్తూనే ఉన్నామని నాగ జగదీష్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పడం మానేసి రాజకీయ పార్టీలపై అబద్ధాలు చెప్పడం, అసంధర్భ ప్రసంగాలు చేయడం జగన్ రెడ్డి తీరు నచ్చక ప్రసంగం ప్రారంభమైన వెంటనే సభా స్థలము నుండి ఉపక్రమిస్తున్నారని ఇదే తంతు అన్నిచోట్ల జరుగుతుందని అధికారులు వాలంటీర్లు భయంతో సభలకు హాజరవుతున్నారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో అనకాపల్లి పట్నానికి పరిసర ప్రాంతాల్లో అనేక నంగనాచి మాటలు చెప్పి హామీలు ఇచ్చి గాలికి వదిలేసి ఏ ముఖం పెట్టుకొని ఈరోజు సభలు నిర్వహించే హక్కు మీకు లేదని ఆ నైతికతను ఎప్పుడో కోల్పోయారని ఇక వైసీపీని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సాధారణ ప్రజలు మహిళలు అధికారులు వాలంటీర్లు భయం గుప్పెట్లో ఉండటంవల్లే సభలకు నిర్బంధంగా వస్తున్నారు తప్ప స్వచ్ఛందంగా సభలకు హాజరయ్యే పరిస్థితి వైసీపీకి లేదని ముఖ్యమంత్రి పదవి లేకుండా వైసీపీ అధ్యక్షుడుగా సభలు నిర్వహించుకోవాలని జగన్ మోహన్ రెడ్డికి నాగ జగదీష్ సవాల్ విసిరారు.




అనకాపల్లి మండలం పిసిని కాడ వద్ద జరిగిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, 81 వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య తదితరులు అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

## డైట్‌లో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు (అటానమస్ ) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భముగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో అత్యున్నత స్థానములలో నిలిచి తమ యొక్క ప్రతిభను చాటుతున్నారని , ప్రతిఒక్క విద్యార్థిని తమ యొక్క లక్ష్యాలను నిర్ణయిచుకొని విద్యార్థి దశనుంచి ఆ లక్ష్యాలను సాధించుకోవడానికి తమ వంతు కృషి చేయాలని తెలియజేసారు . ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు .ప్రతి మహిళా ఎందులోనూ తీసిపోరని మగవారికి ధీటుగా ఓర్పుతో నేర్పుతో ఉన్నత స్థానములలో వున్నారని తెలుపుతూ మన దేశ ప్రథమ మహిళా కూడా స్త్రీయేనని గుర్తు చేసారు .

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .వైకుంఠ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశం " మహిళలు కు అవకాశములు ఇస్తే దేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది" అన్న థీమ్ ని తెలియజేసారు . కళాశాలలో విద్యార్థులలో అమ్మాయిల సంఖ్య ఎక్కువని తెలిపారు .

ఈ సందర్భముగా విద్యార్థులకు వారి తల్లికి ఏవిధముగా సహాయపడుతున్నారో ఇంటివద్ద వీడియోని చిత్రీకరించే పోటీని నిర్వహించడం జరిగినది ఇందులో బెస్ట్ వీడియో లు గా ఎంపిక అయిన వారి తల్లి కి బహుమతులను అందజేసి సత్కరించారు. కళాశాల మహిళా విభాగాధిపతులును సన్మానించారు. మహిళా సిబ్బందికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమమునకు విద్యార్థినులు ముగ్గులు వేసి ఫోటో బూత్ ను ఏర్పాటు చేసారు .విద్యార్థినులు మహిళా దినోత్సవం కు సంభందించిన నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్య క్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .వైకుంఠ రావు గారు ,వివిధ విభాగాధిపతులు,మొదటిసంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళా ఫౌండేషన్ చేస్తున్న సేవలు శ్లాఘనీయం! డా.కూటికుప్పల



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళాభివృద్ధికోసం ది ఇండియన్ మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు జీవిఎల్ పద్మ చేస్తున్న సేవలు శ్లాఘనీయమని ప్రముఖ వైద్యులు పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యా రావు కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ది ఇండియన్ మహిళా ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ సూర్యారావును కలిసి తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అయన మాట్లాడుతూ మహిళలు అభివృధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అక్షరాస్యులుగా మారితే కుటుంబమంతా అక్షరాస్యులవు తారన్నారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు జివిఎల్ పద్మ మాట్లాడుతూ తాము ఎల్లప్పుడూ మహిళల అభ్యున్నతి కోసమే పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో కే.సునీత, ఇందిర, సుభాషిణి, చంద్రిక, అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణపులోవ రిజర్వాయర్ వద్ద భక్తుల కోసం గట్టి బందోబస్తు జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో రావికమతం మండలం, కళ్యాణపులోవ గ్రామం, పోతురాజు ఆలయాన్ని జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ దర్శించుకుని, ఆలయ పరిసరాలు, కళ్యాణపులవ డ్యాం పరిసరాల స్నాన ఘట్టాలను పరిశీలించి కొత్తకోట సిఐ అప్పలనాయుడు కు భద్రతాపరమైన సూచనలు చేశారు.మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణపులోవ రిజర్వాయర్ వద్ద భక్తులు స్నానం ఆచరించి, శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ పోతురాజు బాబు ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం తేది.7 నుండి 9. వరకు జరిగే పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో గట్టి బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోతురాజు ఆలయం వద్ద గురువారం సాయంత్రం నుండి బందోబస్తు నిమిత్తం వచ్చే పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ చేసి, విధులు అప్పగించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించకూడదని సూచించారు.

ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో దృష్టి పెట్టాలని, దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని చెప్పారు. భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. రద్దీ వున్నప్పుడు తోపులాట జరగకుండా చూడాలని సిబ్బంది అప్రమత్తంగా వుండాలన్నారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా వుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.జిల్లా ఎస్పీ తో పాటు డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ లక్ష్మణామూర్తి, కొత్తకోట సిఐ అప్పలనాయుడు కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు, రావికమతం ఎస్సై ధనుంజయ నాయుడు మరియు రోలుగుంట ఎస్సై సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల మహాగర్జనకు భారీగా తరలివెళ్లనున్న దివ్యాంగుల సేవాసంఘం సభ్యులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** మార్చి 9న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో నిర్వహించే వికలాంగుల మహాగర్జన చలో అమరావతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున దివ్యాంగులు హాజరై మద్దతు తెలపాలని వికలాంగుల హక్కుల పోరాటసమితి విశాఖ జాతీయ కోర్ కమిటీ సభ్యులు మారేడుపూడి రమేష్ బాబు, జిల్లా సెక్రటరి శెట్టి కోరారు. దివ్యాంగులకు ఇస్తున్న 3వేల రూపాయల పెన్షన్‌ను 6వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం ఆరిలోవలో దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై వికలాంగుల సమస్యల పరిష్కారానికి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి దివ్యాంగులు హాజరవుతారని తెలిపారు. దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు ఒమ్మి రామరాజు మాట్లాడుతూ వికలాంగుల మహాగర్జనకు తాము పూర్తి సంఘీభావం తెలుపుతున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలంగా దివ్యాంగులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మహాగర్జనతో నైనా ప్రభుత్వాలు కళు తెరిచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో వేటూరి శ్రీనివాసరావు, వీరభద్రం భుజంగరావు, బాలు, లక్ష్మణ్, గంగరాజు, మురళి, అప్పలరాజు, గురుమూర్తి ,మోహన్, నరసింహారావు, నరసింహారావు, రఘునాథ్ పండ, నాగేంద్ర, శ్రీనివాస సాహు, అమ్ములు, స్వర్ణ, బంగారమ్మ, సత్యవతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి ఎన్నికల బరిలో "సీనియర్ జర్నలిస్ట్" ఉదయ కుమార్!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాకరమైన నియోజకవర్గంగా పేరు పొందిన విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గం ఈసారి ఎన్నికలు ఉత్కంఠ భరితంగా జరగ నున్నాయి. ప్రధాన రాజకీయపక్షాల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తూ ఉండగా అదే నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న వడ్లాది ఉదయకుమార్ ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సంసిద్ధులవుతున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో సాధారణ వ్యక్తి 30 సంవత్సరాలు జర్నలిస్టుగా సుదీర్ఘ అనుభవం కలిగి పెందుర్తి నియోజకవర్గం ఉన్న సమస్యలు పూర్తిగా అవగాహన కలిగి ఉన్న ఉదయకుమార్ ఎన్నికల్లో పోటీ చేయడం అందర్నీ ఆలోచింప చేస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు అత్యంత బలియంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఉదయకుమార్ పోటీ చేయడం సాహసోపేత నిర్ణయంగా పలువురు భావిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే ఉదయకుమార్ తన రాజకీయ ఆరంగ్రేటం, అలాగే కార్యాచరణ ప్రణాళికను ప్రకటించ నున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినఉదయకుమార్ కు బ్రాహ్మణ సామాజిక వర్గం బ్రాహ్మణ సంఘాలు మద్దతుతో పాటు నియోజకవర్గంలో గల మిగిలిన సామాజిక వర్గ ప్రజానీకంతో కూడా అత్యంత సన్నిహితంగా మసులుతూ మంచిపేరు పొంది ఉన్నారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలో గల పెందుర్తి, పరవాడ, సబ్బవరం మండలంలో పలు సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వీటిని శాశ్వత పరిష్కారం చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. సమాజంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన జర్నలిస్టులకి, వారి కుటుంబ సంక్షేమానికి అవసరమయ్యే ప్రత్యేక పథకాలు కూడా ఉదయకుమార్ ప్రకటించనున్నారు. పెందుర్తి నియోజకవర్గంలో జర్నలిస్టుగా పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొంది ఉన్న ఉదయ కుమార్ ఎన్నికల రంగంలో దిగుతున్న నేపథ్యంలో వారికి పలువురు తమ సహాయ సహకారాలను ఇప్పటికే ప్రకటించారు. బ్రాహ్మణ సామాజిక వర్గంతో పాటు పలు ప్రజా సంఘాలు సామాజిక వర్గ సంఘాలు కూడా ఉదయకుమార్ అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఉదయకుమార్ తన రాజకీయ భవిష్యత్తు గురించి ప్రత్యేక మీడియా ప్రత్యేక సమావేశంలో ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## ఐఐపీఈ ఎన్ఎస్ఎస్ సమ్మేళనం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ నేషనల్ సర్వీస్ స్కీమ్ సెల్, శివాజీపాలెంలోని జివిఎంసిపి స్కూల్ లో వారి ప్రారంభ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ను నిర్వహించింది. శిబిరం సంగీతం, నృత్యం యొక్క ఆహ్లాదకరమైన సమ్మేళనంతో ప్రారంభమైంది, రోజు కోసం శక్తివంతమైన స్వరాన్ని సెట్ చేసింది. అనంతరం విద్యార్థులు తమ కవితా ప్రతిభను ప్రదర్శించి, ఈ కార్య క్రమానికి సాహిత్యాభిలాషను జోడించారు.

ఎన్ఎస్ఎస్ ఇంఛార్జి మరియు సాంఘిక సంక్షేమ కమిటీ కార్యదర్శి రోహిత్ శుక్లా ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాముఖ్యతను విశదీకరించారు మరియు శిబిరానికి సంస్థ యొక్క విజన్‌ని వివరించారు. జివిఎంసిపిలోని ఆత్మీయ విద్యార్థులు 'గణేష్ స్తోత్రం' పాడటంతో వాతావరణం ప్రతిధ్వనించింది. జివిఎంసిపి ప్రిన్సిపాల్ దుర్గా కుమారి ఈ ఈవెంట్ గురించి ఉత్తేజ కరమైన మాటలను పంచుకున్నారు, ఇది సానుకూల వాతావరణాన్ని సృష్టించింది.

ఐఐపీఈలో విశిష్ట ఫ్యాకల్టీ సభ్యుడు ప్రొఫెసర్ విజయ్ కుమార్, యువకులతో నిమగ్నమై, వారి అభిమాన నటుడు మహేష్ బాబు గురించి చర్చించారు. విద్యార్థులు తమ ప్రయత్నాలలో మహేష్ బాబు అంకిత భావాన్ని అనుకరించాలని ఆయన ప్రోత్సహించారు. ఐఐపీఈ వద్ద రిజిస్ట్రార్ అయిన శ్రీ రామ్ ద్వివేది ఎన్ఎస్ఎస్ లక్ష్యాలపై వెలుగునిచ్చారు మరియు విద్యార్థుల సామాజిక మరియు జాతీయ బాధ్యతలను నొక్కిచెప్పారు.

ప్రత్యేక అతిథి ప్రొఫెసర్ ఎస్ హరినాథ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎయు, ఆంగ్లం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను నొక్కిచెప్పడం, అడ్డంకులను అధిగమిం చాలని విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను ప్రేరేపించారు. ప్రొఫెసర్ సివి రావు భగవద్గీత శ్లోకాన్ని ఉపయోగించుకుని, ఫలితాలపై అనవసర ఆందోళన చెందకుండా శ్రేష్ఠతపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శాలివాహన్ శ్రీవాస్తవ్ ప్రసంగించడం విశేషం. పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహిస్తున్నందుకు, ముఖ్యంగా ప్లాస్టిక్ కంటే స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రోత్సహించినందుకు విద్యార్థు లను ఆయన అభినందిం చారు మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్‌లో వారి చొరవలను అభినందించారు. ప్రొఫెసర్ శ్రీవాస్తవ్ తన స్వంత ఎన్ఎస్ఎస్ అనుభవాల నుండి గీసారు, విద్యార్థులకు విలువైన పాఠాలను తెలియజేయడానికి ప్రముఖ కార్టూన్ పాత్ర ఛోటా భీమ్‌ను ఉపయోగించారు.

వెంకటేష్ మూర్తి, కృతజ్ఞతలు తెలుపుతూ, ముగింపు ప్రసంగాన్ని అందించారు, వారి అతుకులు లేని సంస్థ కోసం ఐఐపీఈ ఎన్ఎస్ఎస్ సెల్ వాలంటీర్లకు ధన్యవాదాలు మరియు GVMCP స్కూల్ యొక్క సహకార ప్రయత్నాలను అభినందిస్తూ. జాతీయ గీతాలాపనతో దేశభక్తి ఉట్టిపడేలా కార్యక్రమం ముగిసింది. ప్రొఫెసర్ ఎస్ హరినాథ్, వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 120 గంటల ఎన్ఎస్ఎస్ కార్యక్రమం యొక్క విచ్ఛిన్నతను విశదీకరించారు. ఇందులో 20 గంటలు ఓరియెంటేషన్‌కి, 30 గంటల క్యాంపస్ కార్యకలాపాలకు మరియు ఫీల్డ్ యాక్టివిటీస్‌లో పాల్గొనడానికి 70 గంటలు కేటాయించారు. అదనంగా, అతను ఎన్ఎస్ఎస్ ద్వారా సులభతరం చేయబడిన అంతర్జాతీయ మార్పిడి అవకాశాలపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నాడు, విద్యార్థుల క్షితిజాలను విస్తరించాడు. ఇంకా, ప్రొఫెసర్ హరినాథ్ విలక్షణమైన ఎన్ఎస్ఎస్ సంతకం క్లాప్‌ని అందించారు. పాల్గొనేవారిలో ఐక్యత మరియు స్నేహభావాన్ని పెంపొందించారు.





## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676